నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం నవంబర్ 09, 2024
www.navatelangana.com

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-రాయపర్తి



రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హమ్య, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మంచి చేస్తున్నారని తెలిపారు. సీఎం చేపడుతున్న రైతు అనుకూల పనులకు కార్యకర్తలం గర్విస్తున్నామని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రథసారథి ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి కొనసాగిస్తున్న పాలనలో మండలం అభివృద్ధి పథంలో దూసుకుకెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. రైతులకు ఇస్తానన్న బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పండించిన ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సరికొండ కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఏసీరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా సమ్మయ్య, ఉల్లెంగుల నర్సయ్య, ఇల్లందుల భగవాన్, సుదర్శన్‌రెడ్డి, ఉబ్బని నవీన్, పీరాని ప్రవీణ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు
సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు

నవతెలంగాణ-నెక్కొండ



రైతులు పండించిన ధాన్యం విక్రయించేందుకు రైతులకు అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు అన్నారు. మండలంలోని రెడ్లవాడ సొసైటీ ఆధ్వర్యంలో గొట్లకొండలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డితో కలిసి సంపత్ రావు ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల సరుకులకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్‌రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్లు దుడిమెట్ల కొమురయ్య, కున్సోతు నైజాం, రాగూర్ కిషన్, ప్రవీణ్ కుమార్, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కులగణను సమర్ధవంతంగా నిర్వహించాలి
మండల ప్రత్యేకాధికారి నీరజ

నవతెలంగాణ-పర్వతగిరి



కుల గణనసర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి నీరజ సూచించారు. పర్వతగిరి పట్టణంలో శుక్రవారం ఇంటింటికి స్టిక్కర్లు, ఇంటి యజమాని వివరాలు ఎన్యూమరేటర్లు ఎలా నమోదు చేస్తున్నారని పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్యూమరేటర్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లో ఇంటింటికీ స్టిక్కర్లు, ఇంటి యజమాని వివరాలు నమోదు అన్ని గ్రామాల్లో పూర్తి చేసి రేపటి నుండి సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎన్యూమరేటర్ మహంకాళి రామస్వామి, అంగన్‌వాడీటీచర్ మంజుభార్గవి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయానికి పూర్వ వైభవం
గ్రామ దేవతలు ప్రజలకు ఇలవేల్పు
ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరపాటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి



ముదిరాజ్ సోదరుల ఆరాధ్య దైవ, ఘన చరిత్ర కలిగిన పెద్దమ్మ తల్లి ఆలయానికి పూర్వ వైభవం తేవడానికి తల్లి ఆశీస్సులతో అభివృద్ధి పనులు మొదలు పెట్టినట్లు ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామ శివారులో కొలువైన్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం పున:నిర్మాణానికి గుడి చుట్టూ ప్రహరీ గోడ, టైల్స్, బెంచిలు, తదితర పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పెద్దమ్మ తల్లిని కోరుకొని పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాలకు గ్రామ దేవతలే రక్షణ కవచాలని అభివర్ణించారు. అలాంటి గ్రామదేవతల ఆలయాలను రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో లేతాకుల మధుకర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమారస్వామి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, బోయిని కుమార్, యాకయ్య, వెంకటయ్య, పరుపాటి రాజిరెడ్డి, కోలా అనిల్, వెంకటయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్‌పోటీలకు ఆర్‌డీఎఫ్ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి



ఈ నెల 5, 6 తేదీలలో ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్టిస్టిక్స్ అండ్ రిథమిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ షిప్ వారు హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జిమ్నాస్టిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల సుమారు 76 మంది అభ్యర్థులు పాల్గొనగా పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ వనిత అచ్యుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థి బి. అంజలి (ఎంపీసీసెకండ్ ఇయర్) విద్యార్థి పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ. జనార్ధన్ శుక్రవారం తెలిపారు. ఈనెల 25 నుండి గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలలో పాల్గనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వైస్ ప్రిన్సిపాల్ రాజు, శ్రీనివాస్, మహేశ్, జయశంకర్, రాంబాబు, సుధాకర్, సంతోష్, సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి వేయించాలి
మండల పశు వైద్యాధికారి కె.రాజు

నవతెలంగాణ-పర్వతగిరి



పశువుల్లో ప్రధానంగా సోకే గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి వేయించాలని మండల పశు వైద్య అధికారి కె.రాజు తెలిపారు. మండలంలోని జమాల్ పురం గ్రామంలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన, గాలికుంటు వ్యాధుల నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. ఈశిబిరానికి స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ కె.రాజు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈశిబిరంలో 114 పశువులు రాగా 56 ఎదుకు రాని 43 దూడలకు నట్టల నివారణ మందులు 1 గెదకు కృత్రిమ గర్భధారణ 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో జేవివో అమరావతి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రలు బి.లక్ష్మయ్య, డి.కుమారస్వామి, పి.వెంకటేశ్వర్లు, టి.ఉపేందర్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను కలిసిన వైద్యాధికారులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సాంబశివరావును శుక్రవారం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించి వారి మన్ననలు పొందాలని, ఆశ కార్యకర్త నుండి మొదలుకొని వైద్యాధికారి వరకు క్షేత్రస్థాయిలో అందరూ పనిచేసి సామాన్యులకు వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు పీహెచ్‌సీ వైద్యాధికారులను కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ మోహన్‌సింగ్, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సుమన్, డాక్టర్ భరత్‌కుమార్, డాక్టర్ విజయ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ ఉదయ్‌రాజ్, డాక్టర్ అర్చన, డాక్టర్ అరుణ్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రూ.500 బోనస్..





రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే సన్నధాన్యానికి రూ.500 బోనస్ లభిస్తుందని, రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని, ప్రతి ఒక్క రైతుకు ఈవిషయంపై అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఎ-గ్రేడ్‌కు రూ.2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయిశ్చర్ ఉండాన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ రవీందర్, సొసైటీ డైరెక్టర్లు వీరస్వామి, రాజు, కిషన్, నాయకులు మాధవరెడ్డి, అంజన్‌రావు, వీరమ్మ, నాగరాజు, సంధ్యారాణి, కిషోర్‌యాదవ్, రాజు, రాంరెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.

మౌళిక వసతులు కల్పించాలి..

గీసుగొండ:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌళిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు.. ఈకార్యక్రమంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు వీరగోని రాజకుమార్, కొమ్ము శ్రీకాంత్, దౌడు బాబు, కందికొండ రాజు , అనిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్టర్లతో వరి కోతపై అవగాహన అవసరం

సమీక్ష సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నవతెలంగాణ-వరంగల్

రైతులు నష్టపోకుండా హార్వెస్టర్లతో వరి కోత పై అవగాహన అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరికోత యంత్రం యజమానులతో (హార్వెస్టర్లతో) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంట పూర్తిగా వరి నారుమల్లు ఎండి పోయాక మాత్రమే వరికోతలు చేపట్టాలని హార్వెస్టర్లకు సూచించారు. మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులచే మండలాల వారీగా రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి రైతులు పండించిన వరి పంట కోతకు ఎప్పుడు వస్తాయనే విషయం పై క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు నిర్ధారించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధను ఆదేశించారు. రైతుకు లాభం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ ఇన్‌ఛార్జ్ డిఆర్వో విజయలక్ష్మీ, ఆర్డీవో జి.లక్ష్మి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీసీఎస్ ఓ కిష్టయ్య, డీఎంవో సురేఖ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు పెరిగిన జీతాలు తక్షణమే అమలు చేయాలి



సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని పాత బీట్ బజార్‌లోని కిరాణా షాపులలో పనిచేస్తున్న కార్మికులకు తక్షణమే పెరిగిన జీతాలను అమలు చేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత బీట్ బజారులోని కిరాణం అండ్ అనాజ్ దుకాణాలలో తిరుగుతూ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ గత సంవత్సరం కిరాణం అనాజ్ సెక్షన్‌లో పనిచేస్తున్న గుమస్తా కార్మికులకు పెరిగిన జీతాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు జీతం రూ.2వేలు పెరిగితే యాజమాన్యం మాత్రం రూ. 500నుండి రూ.1500 మాత్రమే చెల్లిస్తున్నట్లు కార్మికులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. పెరిగిన జీతం ఇవ్వమని అడిగితే ఇష్టమైతే పని చేయండి లేదంటే వెళ్లిపొమ్మని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మహిళా గుమస్తులకు జీతాలు అసలే పెంచడం లేదని, సంవత్సరాల తరబడి తక్కువ వేతనంతో రోజుకు 12 గంటలు పనిచేస్తున్న గుమస్తాలకు పనిభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డు లాంటివి లేక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. ఇప్పటికైనా పెరిగిన వేతనాలను అమలుపరిచి కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ బోనస్ సర్వీసెస్ సౌకర్యాలు లాంటివి కల్పించి కనీస వేతనంగా నెలకు రూ.26వేలు ఇవ్వాలని యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనిఎడల జీతాలు పెరిగే వరకు సీఐటీయూ పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు కుమార్, అశోక్, అనిల్, వెంకటేశ్వర్లు, రాధిక, రమ్య, రాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల భాగస్వామ్యంతోనే ఆర్థిక ప్రగతి

మహాలక్ష్మీతో ఆర్టీసీ లాభాల బాట..
రీజియన్ పరిధిలో రూ.5.58 కోట్ల ఆదాయం
త్రైమాసిక పురస్కారాల ఉత్సవంలో
ఆర్టీసీ ఆర్ఎం విజయభాను

నవతెలంగాణ-నర్సంపేట



మహిళల భాగస్వామ్యం ఉంటేనే సమాజం ఆర్థికంగా ప్రగతి సాధ్యపడుతుందని ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ విజయభాను అన్నారు. గురువారం ఆర్టీసీ డిపోలో రీజియన్ స్థాయి ప్రగతి చక్రం పురస్కారాల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ఎం మాట్లాడారు. మహాలక్ష్మీతో ఆర్టీసీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఇంతకు ముందు ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్సులు ఎదురు చూసే పరిస్థితి ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం అమల్లోకి తీసుకొచ్చాక బస్సుల కోసం ప్రయాణికులు ఎదురు చూసే పరిస్థితి వచ్చిందన్నారు. ఇందులో మహిళా ప్రయాణికులు ఉండడం వల్ల ఆర్టీసీకే కాదు యావత్ సమాజ ఆర్థిక ప్రగతిలో వారి భాగస్వామ్యం పెరుగనుందన్నారు. ఆర్థిక ప్రగతిలో మహిళల భాగస్వామ్యం 32 శాతం ఉండగా అది కాస్తా 60 శాతానికి పెరిగే అవకాశాలు లేకపోలేదన్నారు. మహిళల ప్రాధాన్యత పెరిగితే దేశం అమెరికాను మించిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మీ పథకం అమలు చేయడం వల్ల అత్యధిక మంది మహిళలు ఆర్థిక ప్రగతిలో పాలుపంచుకునే అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ ఉద్యోగుల కృషి వల్ల రీజియన్ పరిధిలో రూ.5.58 కోట్ల ఆదాయం పెరిగడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ క్రమంలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. బస్సుల్లో ప్రయాణం చేస్తున్న మహిళల పట్ల డ్రైవర్లు, కండక్టర్లు మార్యద పూర్వంగా వ్యవహరించాలన్నారు. ఆర్టీసీకి ప్రయాణికులే ముందు ప్రాధాన్యత అని గుర్తించుకోవాలన్నారు. ఓపికతో విధులను నిర్వర్తించాలని ఎక్కడ తగ్గాలో అక్కడే విజయం ఉంటుందన్నారు. ప్రమాద రహిత ప్రయాణం కోసం ఉద్యోగులు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలికంగా బాధపడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ హెల్త్ ప్రొఫైల్‌లో పేర్కొన్న సీ,డీ గ్రూపులో ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా మందులను వేసుకోవాలన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా బాగుంటేనే ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్య స్థానానికి చేరుకుంటారన్నారు. 60 ఏండ్ల ఉద్యోగ సర్వీసులో ఆరోగ్య సూత్రాలు పాటించినట్లయితే మరో 20 యేండ్లు బతుకగలిగే శక్తి సంపాదించుకుంటారన్నారు. అవార్డుగ్రహీతలు మిగతా ఉద్యోగులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రగతి చక్రం త్రైమాసి పురస్కారాలను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్, మాధవరావు, డీపో మేనేజర్‌లు ప్రసున్న లక్ష్మీ ధరమ్ సింగ్, జోస్నా, రవికిరణ్, మోహన్‌రావు, స్వాతి, రీజియన్ పీవో అర్పిత, అసిస్టెంట్ మేనేజర్ భవాని, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

కుంటపల్లిలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం.

మండలంలోని కుంటపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు పండ్లను పంపిణీ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతాల ప్రతాపరెడ్డి, రౌతు వరదరాజు, జున్న యాకయ్య, జున్న రమేష్, వెంకటయ్య, ఆకుల శివరాజ్యం, రౌతు అనిల్, జున్న దేవేందర్, జున్న రాజమల్లు, ఇందూరు శివారెడ్డి, గోపతిరాజు, కావట్టి రాజు, పులిపాటి మధు, రౌతు కోటి, నాయకులు చోల్లేటి మాధవరెడ్డి, మెట్టుపల్లి రమేష్, అచ్చ నాగరాజు, ఆగపాటి రాజు, హరిబాబు, తీగల రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి:

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాణా సంచాలు పేల్చి, కేక్ కట్ చేసి తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు మాచార్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సరికొండ కష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, ఏసీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూక్యా సమ్మయ్య, ఉల్లెంగుల నర్సయ్య సుదర్శన్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మండల యూత్ అధ్యక్షుడు కోతి కళ్యాణ్, యూత్ నాయకుడు మైహమూద్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, ఉబ్బని నవీన్, పీరాని ప్రవీణ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా దూరంగా ఉండాలని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల పర్వతగిరిలో మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్ర´మాన్ని ఆయన నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు మాదకద్రవ్యాల బారిన పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నట్లుగా, సేవిస్తున్నట్టుగా తెలిస్తే 1908కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం భీమా, శ్రీరామ్, రవీందర్, చందూలాల్, కీర్య ఎంఆర్‌సీ సిబ్బంది గారే జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిట్స్ కళాశాలలో కంపెనీ ప్రాంగణ నియమాకాలు

నవతెలంగాణ-నర్సంపేట



బిట్స్ కళాశాలలో శుక్రవారం ఇంజనీరింగ్ చివరి సంవత్సరం సివిల్ ఈఈఈ, ఎంఈ, ఈసీఈ విద్యార్థుల ఎంపిక కోసం ఎంఆర్ఎఫ్ టైర్స్ మ్యానిఫాక్చరింగ్ కంపెనీ ప్రాంగణ నియమాకాలు చేపట్టారు. శుక్రవారం కళా శాలలో నిర్వహించిన ప్రాంగణ నియమాకాలలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న సివిల్, ఈఈఈ, ఎంఈ, ఈసీఈ డిపార్టుమెంట్ విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపికచేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కంపెనీ ప్రతినిధి కింగ్ స్టన్ మాట్లాడుతూ సంస్థలో ఖాళీగా ఉన్న ట్రేయిని ఉద్యోగానికి సంవత్సరానికి రూ.2.46 లక్షల వేతనం చెల్లిస్తామని తెలిపారు. ప్రాంగణ నియమాకం మొదటగా నిర్వహించిన రాత పరీక్షల్లో 178 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 91 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. హెచ్ఆర్ రౌండ్‌లో 40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు సంస్థ డైరెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఎంపికైన విద్యార్థులకు నియమాకపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీఎస్.హరిహరన్, అకాడమిక్ కోఆర్డినేటర్ వి.నారాయణ, ముఖ్య ప్రాంగణ నియామాకపు అధికారి ఎస్.సురేష్, ట్రెనింగ్, ప్లేస్‌మెంట్ హెడ్ షఫీ, అహ్మద్ పర్వేజ్, డీన్ స్టూడెంట్ ఆఫేయిర్స్ ఎస్.ఫణీంద్ర, టీపీవో ఆర్.రణధీర్‌రెడ్డి, బి.సాంబశివుడు తదితర విభాగాధిపతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నెక్కొండ

నేడు(శనివారం) ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నెక్కొండ, పత్తిపాక, రెడ్లవాడ, అలంకానిపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 33/11కేవీ పత్తిపాక, 33/11కేవీ అలంకానిపేటలలో సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ వర్క్, 33/11కేవీ రెడ్లవాడ ఫీడర్‌లోని లైన్ కింద చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపడుతున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అన్ని గ్రామల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నవతెలంగాణ

2

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శనివారం | నవంబర్ 9, 2024 | www.navatelangana.com

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- హనుమకొండ డీఆర్‌డీఏ పీడీ నాగపద్మజ



నవతెలంగాణ-హసన్‌పర్తి

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు దాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ డిఆర్ డిఓ నాగపద్మజ అన్నారు.శుక్రవారం హసన్ పర్తి మండలంలోని మడిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్ డిఓ నాగపద్మజ ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఆర్ డిఓ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.సన్న రకం వడ్లకు క్వింటాకు ధర రూ.2320లు తో పాటు ప్రభుత్వం రూ.500లు బోనస్ ఇస్తుందని తెలిపారు.ప్రతి దాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు,కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని డిఆర్ డిఓ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చందరాజు సంతోష్,చిర్ర విజయ్ కుమార్,జంపాల రమేష్, జక్కుల రవీందర్,గడ్డం కిషన్, మాచర్ల మహేందర్, కండికొండ రాజేందర్, చింత యాకయ్య, కావేరి, ప్రగతి గ్రామైక్య సంఘాల అధ్యక్షులు ముంజ అనిత, కందికొండ శిరీష, వివోఏ లు బుర్ర శ్రీదేవి, స్వరూప,వివో లీడర్లు రమాదేవి, ప్రవళిక, కళ్యాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యాభివృద్ధికి వృద్ధుల అనుభవం ఎంతో అవసరం



నవతెలంగాణ-సుబేదారి

పాఠశాల స్థాయినుండే విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక, కుటుంబ విలువలు అంతో అవసరని, ఇందుకు తాత, నానమ్మ, అమ్మమ్మల అనుభవం వారి సూచనలు ఎంతో అవసరమని జిల్లా సంక్షేమశాఖ అధికారిణి జయంతి అన్నారు. హనుమకొండ ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న మానవీయ విలువలు, పాఠశాల విద్యార్థులకు నేర్పడంవల్ల కుటుంబ వ్యవస్థకు, భావిసమాజానికి, విద్యార్థుల వ్యక్తిగత జీవితానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పేజ్ ఇండియా కో-ఆర్డినేటర్ శ్యామ్‌కుమార్, సిడబ్ల్యుసి సభ్యులు కజాంపురం దామోదర్, సభాధ్యక్షులు దామెర నర్సయ్య, హెచ్ఎం కె.శ్యామ్ కుమార్, ఎఫ్ఆర్ఓ రవి క్రిష్ణ, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, కార్యవర్గ సభ్యులు, శ్రీనివాసమూర్తి, కన్నూరి ఉపేంద్రాచారి, రవీందర్ గౌడ్, మల హాల్‌రావు, లక్ష్మినారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చింతగట్టులో సీపీఐ(ఎం) మహాసభ



నవతెలంగాణ-హసన్‌పర్తి

పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడిరాజుల రాములు అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలం చింతగట్టు గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ మహాసభ నిర్వ హించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ సీపీఐ(ఎం)పార్టీ గ్రామ ప్రజలకు అండగా ఉంటదని, గ్రామంలోని స్థానిక స మస్యలపైన పోరాడి సీసీరోడ్డు, స్మశానవాటిక సాధించుకోవడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, వేలు, సుమన్, రజిత, గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాసభలో పుల్ల అశోక్‌ను సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఓటరు జాబితాలో సవరణకు ప్రత్యేక శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఓటరు జాబితా లో సవరణ కై స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం10గంటల నుండి సాయంత్రం వరకు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి పౌరుడు తమ ఓటరు నమోదును ఓటరు జాబితాలో పరిశీలించుకోవ చ్చు అన్నారు. క్లైములు అభ్యంతరాలకై దరఖాస్తు ఫారాలు 6,7,8, నీ స్వీక రించబడతాయన్నారు. 2005 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫారం-8తో ఓటర్ జాబితాలో పేరు, చిరునామా తదితర సవరణలు చేసుకోవడానికి శాసనసభ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి ఇతర పోలింగ్ కేంద్రం, ఇతర శాసనసభ నియోజకవర్గ మార్పిడికి అవకాశం ఉందన్నారు . ఫారం 7తో చనిపోయిన వారు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు డూప్లికేట్ ఎంట్రీలను తొలగించబడతాయని తెలిపారు. ఆన్లైన్ చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 28, 2005 వరకు అవకాశం ఉందని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పశు వైద్య శిబిరం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని వెంకటాపూర్, సింగరాజు పల్లి గ్రామాల్లో నిర్వహించిన ఉచి త గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పశువైద్యా శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకట్ నారాయణ, డాక్టర్ రజిని, సహాయ సంచారకులు విబిఆర్ఐ హైదరాబాదు వారు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువులలో వచ్చు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకట్ నారాయణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు రైతులు తప్పకుండా తమ పశువులకు ఇప్పించుకోవాలని తద్వారా తమ పశువులకు వ్యాధుల బారినుండి కాపాడడంతో పాటు పశువులకు పునరుత్పత్తి శక్తి పెరుగుతుందని దాని ద్వారా పాలదిగుబడి కూడా పెరిగి రైతులు ఆర్థికంగా బలపడతారని ఆయన తెలిపారు. డాక్టర్ రజిని సహాయ సంచాలకులు విబిఆర్ఐ వారు టీకాల కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలించి రైతులకు టీకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగమణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దీపిక, డాక్టర్ వినయ్, విఎల్‌వో లక్ష్మణ్, సిబ్బంది సిరాజుద్దీన్, సారంగం, శంకర్, సతీష్ రెండు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం సీజ్



నవతెలంగాణ-నడికూడ

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపణీ చేస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు సీఐ క్రాంతికుమార్, ఎస్సై శివ కృష్ణలు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చర్లపల్లిలో శుక్రవారం ఉదయం 8 గంటలకు పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా నార్లపురం వైపు నుండి వస్తున్న టాటా ఏసీ వాహనాన్ని తనిఖీ చేయగా 40 బస్తాల్లో రూ.52వేల విలువైన 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభించడంతో ఇద్దరి పంచుల సమక్షంలో బియ్యం, వాహనాన్ని సీజ్ చేసి పర్వనేని కుమారస్వామి, డ్రైవర్ తూర్పాటి శ్రీధర్‌లపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఇదే సమయంలో చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో చర్లపల్లి చెందిన తూర్పాటి ఐలయ్య దొడ్డుబియ్యం తరలిస్తుండగా పట్టుకుని విచారించడంతోగ్రామాల్లో దొడ్డు బియ్యం కొనుగోలు చేసి మహారాష్ట్ర వ్యాపారులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. మల్లారెడ్డిపల్లికి చెందిన రేషన్ డీలర్ భర్త ఆనంద్ వద్ద రూ.52 వేల విలువైన 40 గన్ని సంచులు 20 క్వింటాళ్ల బియ్యం కొనుగోలు చేశానని, నార్లపురం కుమ్మరివాడలో ఇంటి నెంబర్1-79/2 గల ఇంట్లో 90 బస్తాల్లో రూ.1.17 లక్షల విలువైన 45 క్వింటాళ్ల బియ్యం నిల్వ చేసినట్లు చెప్పారు. దీంతో ఆ రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి ఐలయ్యపై కేసు నమోదు చేశామన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



నవతెలంగాణ నయీంనగర్

నేడు నిర్వహించనున్న న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్-చైర్మన్‌లు బీవీ.నిర్మలా గీతాంబ, సిహెచ్.రమేష్‌బాబులు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ న్యాయమూర్తి మాట్లాడుతూ 'న్యాయ సేవ అధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం' సందర్భంగా శనివారం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు హాజరు కాబోతున్నారన్నారు. ఈ అవగాహన సదస్సులో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నత అధికారులు, న్యాయవాదులు లబ్ధిదారులు, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, మెప్మా పాల్గొననున్నారు. శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ నుండి వైకల్యం కలిగిన వారికి లింబ్స్, వీల్ చైర్లు, క్రచర్స్, హియరింగ్ ఎయిడ్స్ అందించడం జరుగుతుంది , న్యాయ సేవాధికార సంస్థల ఉద్దేశాలు, లక్ష్యాల గురించి వివరించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విజ్ఞాన మార్పిడికి సాంకేతిక కార్యక్రమాలు గొప్పవేదిక

- సీఎస్ఐఆర్-ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌వీ.చౌదరి
- నిట్‌లో టెక్నోజియాన్-24 ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీఓఎస్ కాలనీ

వరంగల్ ఎన్ఐటి టెక్నోజియాన్-24 మూడు రోజుల జాతీయ సాంకేతిక ఉత్సవాలను సిఎస్ఐఆర్-ఐఐసిటి హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌వి చౌదరి ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని , నెట్‌వర్క్‌ను పరస్పరం మార్పిడి చేసుకోవడానికి ఇటువంటి సాంకేతిక కార్యక్రమాలు గొప్పవేదిక అన్నారు. పాల్గొనేవారు టెక్నోజియాన్ నుండి అనుభవాలు వారిని వారి డొమైన్స్‌లో మరింత బలపరుస్తాయని, వారికెరీర్ అవకాశాలను మెరుగుపరచడంలో సహాయప డతాయని ఆయన ఆకాంక్షించారు. ప్రతివిద్యార్థి దీన్ని ఒక అనుభవపూర్వక పాఠంగా తీసుకుని కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ హాల్‌లో పాల్గొని దేశానికి చెందిన సమస్యలకు పరిష్కారాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రొఫెసర్ హరిప్రసాద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, టెక్నికల్ సొసైటీ టెక్నోజియన్ గురించి వివరించారు. విద్యార్థులు డిపార్ట్‌మెంట్లు, క్లబ్‌ల నుండి కార్యకలాపాలను ఒకచోట చేర్చడానికి కృషి చేశారని అన్నారు. పాల్గొనేవారికి గొప్పఅభ్యాస అనుభవాన్ని ఆయన ఆకాంక్షించారు. ఈ సంవత్సరం టెక్నోజియాన్ కోసం 50కంటే ఎక్కువ ఈవెంట్‌లను నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించారు. ఈ సంవత్సరం డిపార్ట్‌మెంట్ సొసైటీలు, క్లబ్‌ల ద్వారా ఈవెంట్‌లు నిర్వహించబడతాయి. అలాగే రెండురోజుల్లో సాంకేతిక ప్రదర్శనలు, అతిథిఉపన్యాసాలు నిర్వహించనున్నారు. రోబోటిక్స్‌క్లబ్ శనివారం సాయంత్రం 6 గంటలకు ఈవెంట్‌ను నిర్వహిస్తుండగా ఇందులో 100 మందికి పైగా పాల్గొంటున్నారు. సవాలుగా ఉన్న ఇంజినీరింగ్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యార్థుల కోసం శుక్రవారం రాత్రి నుంచి 48 గంటల హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సమన్వయకర్త ఇషాన్, డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్ల అన్నదానం గొప్ప : ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ ధర్మసాగర్

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రాయిగూడెంలోని ప్రధాన రహదారి చిల్పూర్ రోడ్డు ప్రాంతంలో ఆర్చికి శంకుస్థాపన, శ్రీ సరస్వతి మాత, సోమ లింగేశ్వర ఆలయాలల్లో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని శ్రీ సరస్వతీ మాత, సోమలింగేశ్వర ఆలయాలు మరోరెండో బాసరగా తీర్చిదిద్దేందుకు సోమలింగేశ్వర చారి తన ఆస్తులను అమ్మి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం గొప్ప శుభపరిణామం అన్నారు. చిల్పూరు రోడ్డు నుండి ఈ ప్రాంతం వరకు వారి అభ్యర్థన మేరకు బీటీ రోడ్డు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం సెంట్రల్ లైటింగ్, ఐమాస్ట్ లైటింగ్ సిస్టం,ఔటర్ కెనాల్ సిస్టం తో కెనాల్ కాలువలో నీరు నిలువ ఉండేవిధంగా చేయడంతో పాటు పాటు నాలుగు స్నానపు గదులను నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అన్నదానం కోసం ఈశ్వరయ్యతోపాటు పదిమంది భక్తులు రూ.10లక్షలు చెల్లించగా వారిని అభినందించి తనవంతుగా రూ.1లక్షతోపాటు ఈ ప్రాంతంలోని మిల్లర్ల సహకారంతో ఏడాదికి సరిపడా బియ్యాన్ని అం దించేందుకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పిట్టల శ్రీలత సత్యనారాయణ, మాజీ సర్పంచులు ఎరవెల్లి శరత్, పెసర రమేష్, మొగిలి, మాజీ ఉప సర్పంచ్ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, ప్రముఖులు దామోదర్, సంపత్, చంద్రశేఖర్, చిల్పూర్ మండలం మాజీ ఎంపీపీలు, మాది జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం - పట్టించుకోని ఉన్నతాధికారులు





నవతెలంగాణ-కమలాపూర్

విధుల పట్ల వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా పట్టించుకోని ఉన్నతాధి కారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లు వెచ్చించి ప్రజల వైద్యం కోసం వెచ్చిస్తుంటే ఇక్కడ మాత్రం వైద్యులు వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉం డకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కమలాపూర్ మండల కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఆరోగ్యసేవలందించాలని నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలు పాటించకుండా వైద్యులు వైద్యసిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్యకేంద్రంలో మధ్యాహ్నం వరకే విధులునిర్వహించి వెళ్ళిపోతున్నారని, ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

న్యాయం చేయాలని ఎరువుల దుకాణం ముందు రైతుల ఆందోళన

నవతెలంగాణ-శాయంపేట

ఆరుగాలం శ్రమించి వరిపంట సాగు చేయగా విత్తనాల్లో కల్తీ జరగడంతో ఈనే దశకు పంట వచ్చిన ఈనడం లేదని తాము నష్టపోయామని రైతులు ఎరువుల దుకాణం ముందు ఆందోళన చేపట్టిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత రైతులు రాయరాకుల మొగిలి,వజ్జీర్ శంకర్‌రావు, నూనేటి రాజయ్య, మారజోడి నిరంజన్ రావు, నాగలగాని రామయ్య, దండబోయిన ఐలయ్య, కుమ్మరపల్లి గోపాలరావు, నాలిక మహేందర్ లు మాట్లాడుతూ శాయంపేటలోని సాయి ఎరువుల దుకాణంలో యశోద కంపెనీకి చెందిన జైశ్రీరామ్ వరి విత్తనాలను కొనుగోలు చేసి, వరి పంట సాగు చేసినట్లు తెలిపారు. పంట ఎదిగి ఈనే దశకు చేరుకున్నప్పటికీ పంట ఈనడం లేదని విత్తనాలలో కల్తీ జరిగిందని రైతులు గ్రహించారు. ఇదే విషయాన్ని షాపు డీలర్, మండల వ్యవసాయ అధికారికి రైతులు విన్నవించుకోగా పంట క్షేత్రాలను సందర్శించి పరిశీలించినట్లు రైతులు తెలిపారు. సంబంధిత డీలర్ కంపెనీ ప్రతినిధులను పిలిపించి పంట శాంపిల్స్‌ను సేకరించాలని చెప్పినప్పటికీ 15 రోజుల నుండి కంపెనీ ప్రతినిధుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో, రైతులు డీలర్‌ను అడిగితే కంపెనీ దృష్టికి తీసుకెళ్లాలని చెబుతున్నట్లు తెలిపారు.

దీనిపై ఆగ్రహించిన చెందిన రైతులు శుక్రవారం ఫర్టిలైజర్ షాప్ ముందు కల్తీ విత్తనాలతో పంట నష్టపోయామని, నష్టపరిహారం చెల్లించిన్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. 20ఎకరాల్లో పంట సాగు చేసి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా విత్తన డీలర్ శంకరయ్య తన తప్పిదం లేదని నష్టపోయిన పంటను క్వింటాల్‌కు రూ.3వేల చొప్పున కొనుగోలు చేస్తానని, ఎకరాకు వరివిత్తనం బస్తా ధరచెల్లిస్తానని ఒప్పుకున్నప్పటికీ రైతులు మొండికేశారు. చివరికి రైతు వేదికలో ఏవో గంగాజమునకు రైతులు కల్తీ విత్తనాలపై ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్లో సమాచారం అందించి, సోమవారం శాస్త్రవేత్తను కల్తీ విత్తనాలపై పరిశీలించేందుకు పంపించాలని కోరడంతో డీఏఓ స్పందించినట్లు ఏవో తెలిపారు.

రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించడానికే కుల గణన సర్వే : జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

భారతదేశ చరిత్రలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడమే కాక, చట్టసభలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడానికి కులగణనను ధైర్యంగా చేపడుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ పాల్గొని కేక్ కట్ చేసి, పండ్లు పనులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల, రైతుల కళ్లలో వెలుగులు చూస్తున్నామన్నారు. కామారెడ్డిపల్లెలో రాహుల్ గాంధీ చెప్పిన మాటను స్ఫూర్తిగా తీసుకొని సీఎం రేవంత్‌రెడ్డి కులగణన సర్వే చేపడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటంగూరి రామ్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, నాయకులు చిందం రవి, మార్కండేయ, కట్టయ్య, రమేష్, రాజేందర్, కృష్ణమూర్తి, డిటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు గుడుంబా విక్రేతల అరెస్ట్



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారా అమ్ముతున్నఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని పెద్దకోడేపాకలో శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించగా, గుడుంబా అమ్ముతున్న పాలకుర్తి సారయ్య కోగిల సమ్మమ్మ వద్దనుండి (12)లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని శాయంపేట తహసిల్దార్ కాల్వల సత్యనారా యణ ముందు బైండోవర్ చేయగా, వీరితో పాటు పాత కేసులలో ముద్దాయిగా ఉన్న గంగిరేణిగూడెంకు చెందిన మాలోత్ దేవుసింగ్‌ను కూడా తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై సులోచన, కానిస్టేబుల్లు విజయకుమార్, రవీందర్ పాల్గొన్నారు.

సీఎంకు ఎమ్మెల్యే నాయిని జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎంకు రంజిత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత వి ద్యుత్, రూ.500లకే గ్యాస్ ,అన్ని గురుకుల పాఠశాలలో 40శాతం మెస్ చార్జీలు పెంచి విద్యావ్యవస్థలో సములమార్పులు తీసుకొచ్చే విధంగా రూ.1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, టీచర్ నియామకాలు, వీసీల నియామకాలు చేపట్టి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో విద్యా ,వైద్య, ఉపాధి అవకాశాలుపై శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ సుధాకర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్‌గా డాక్టర్ మే డారపు సుధాకర్‌ను నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాపోలు వీరమోహన్‌కు, సహకరించిన పెనుగొండ రమేష్, కాటబట్టిని రమేష్, చిలుకమారి వెంకటేశ్వర్లు, పెనుగొండ వెంకటేశ్వర్లు లకు కతజ్ఞతలు తెలిపారు.

పీజీ రెండవ సెమిస్టర్ ఫలితాల విడుదల



నవతెలంగాణ-నయీంనగర్

పింగిళి ప్రభుత్వ కళాశాల అటానమస్ 2023-24 విద్యా సంవత్సరం సెకండ్ సెమిస్టర్ పీజీ ఫలితాలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి విడుదల చేశారు. ఇటీవల సెప్టెంబర్‌లో జరిగిన పీజీ సెకండ్ సెమిస్టర్‌లో సబ్జెక్టు వారిగా ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను చూసుకోవడానికి కళాశాల వెబ్సైట్ గాని, కళాశాలలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్‌ని కానీ, సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఎంఏ ఇంగ్లీషులో 73శాతం, హిస్టరీలో 67 శాతం, ఎంఏ తెలుగులో 95 శాతం, ఎంఎస్సీ బాటనీలో 90 శాతం, ఎంఎస్సీ మైక్రో బయాలజీ లో 88 శాతం, ఎంఎస్ సి జువాలజీ లో 82 శాతం, ఓవరాల్ గా 150 మంది స్టూడెంట్స్కి 121 మంది స్టూడెంట్స్ ఉత్తీర్ణత కాగా మొత్తంగా 80.66 శాతం పాస్ కావడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ సుహాసిని, అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ పి. రాజిరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లారం అరుణ, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఊరుగొండ విద్యుత్ సబ్ స్టేషన్ రెండవ శనివారము విద్యుత్ మరమ్మతు కారణంగా ఉదయము 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ నీ నిలిపి వేయబడునని ఈ నేపథ్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల ఊరుగొండ, పసరుగొండ, పులుకుర్తి ,దుర్గమ్మ పేట, సీతారాంపూర్ గ్రామ గహ విద్యుత్ వాణిజ్య పారిశ్రామిక మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ సహాయ ఇంజనీర్ గుర్రం రమేష్ తెలిపారు.

కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

కేరళ వాయనాడు ఉప ఎన్నికల్లో భాగంగా ప్రియాంక గాంధీ గెలుపు కోసం భీమదేవరపల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గజ్జల సురేష్, గుడికందుల రాజు, తకిల్ పాషా, మీస మహేష్, మాడుగుల ఎజ్రా, సదానందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు

- జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ జిల్లానాయకులు బోనపల్లి రఘుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి జిల్లా నాయకులు బోనపల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టగానే అమలు చేశారని గుర్తు చేశారు. అతి త్వరలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, నాయకులు మోరే రాజయ్య, శ్రీను, కూరాకుల రాజు, పోలేపల్లి అశోక్, వైద్యుల వెంకట్ రెడ్డి, రవి, సందీప్ రెడ్డి, రాజిరెడ్డి, కట్టన్న, సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.



పోడుకు పాల్పడితే కఠిన చర్యలు



నవతెలంగాణ-మంగపేట

రిజర్వుడు ఫారెస్ట్ భూముల్లో చెట్లను నరికి పోడుకు పాల్పడితే చట్టరీత్యా కఠి న చర్యలు తప్పవని మంగపేట ఇన్‌చార్జి అటవీ క్షేత్రాధికారి ఎం అశోక్ హెచ్చరిం చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అటవీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడారు. మండలంలోని పూరేడుపల్లి బీటు పరిధిలోని కంపార్ట్మెంట్ నెంబర్ 48లోని రిజర్వుడ్ ఫారెస్ట్ భూమిలో పూరేడుపల్లి గ్రామానికి చెందిన మల్కం నరసింహరావు, కొప్పుల సాంబయ్య పోలం సమ్మయ్య ఎట్టి ఆదినారాయణ, ముప్పిడి కృష్ణ అనే వ్యక్తులు అక్రమంగా చెట్లను నరికి పోడు చేసుకుంటున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి వారిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అటవీ చట్టాల ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అశోక్ వెల్లడించారు. ఈ దాడుల్లో ఫారెస్ట్ అధికారులు ఎండి రషీద్, జి దివ్య, బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

సెర్ప్ డీఆర్డీఏ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం నరసింహ సాగర్ గ్రామంలో సెర్ప్ డీఆర్డీఏల ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను శు క్రవారం డీపీఎం గోవింద్ చౌహన్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్ర యించాలని అన్నారు. మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లకు రూ.2320, దొడ్డు రకం వడ్లకు రూ.2300 ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోని తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం అప్పారావు, సీసీలు శ్రీను తదితర రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాల్లో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ఆయా చోట్ల కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు. ప్రజా పాలనలో రైతుల సంక్షేమానికి చేపడుతున్న అన్ని కార్యక్రమా లను అమలు పరుస్తూ, అభివృద్ధి కోసం సీఎం కృషి చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా నాయకులు రామ్‌నర్సింహారెడ్డి, బుర్ర కొముర య్య, అంబాల శ్రీనివాస్, పైడిపల్లి రమేష్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, సాంబమూర్తి, రాజేందర్ దేవన్, పృథ్వి, రంజిత్, 100 పడకల ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల ముఖ్య నా యకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గుట్ల తిరుపతి మాట్లాడుతూ సీఎం రేవం త్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి పరిచేలా అందరు సహకరించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యనారాయణ, జిల్లా మండల నాయ కులు దొడ్డి కిష్టయ్య, మూలశంకర్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, రాజమహమ్మద కొమురయ్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : గణపురం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు గణపురం గ్రామ కమిటీ అధ్య క్షులు ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. భూపా లపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాట్లా డుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాడన్నారు. రాష్ట్ర ఎస్సీ



ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా, జిల్లా నాయకులు బోనాల రాజమౌళి భూ పాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువనసుందర్ మా జీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, ఎస్సీ విభాగం మండల అధ్య క్షులు ఎల్ల స్వామి, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ మాజీ జెడ్పీటీసీ శివశంకర్‌గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారా యణగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పల శ్రీనివాస్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

సింగరేణి ఏరియా జీఎంకు కాంగ్రెస్ వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి కంపెనీ దత్తత గ్రామమైన పెద్దాపూర్‌లో పలు అభివృద్ధి పను లకు నిధులు మంజూరు చేయాలని పెద్దాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ నా యకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో సిం గరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దాపూర్ గ్రామ ప్రజలకు ప్రధానంగా మంచినీటి కొరత తీర్చేందుకు ఐదు బోరు మోటర్లు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండు తోపాటు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలన్నారు. వేణుగోపాలస్వామి దేవాలయం చుట్టూ ప్రహరి నిర్మాణానికి నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ నిర్మాణంకు ఓసి-3 నుండి 100 టిప్పర్ల మట్టిని ఇప్పించా లని కోరారు. ఎస్సి, బీసీ కమ్యూనిటి హాల్స్ నిర్మించాలని కోరారు. యువత, ప్రజల సౌకర్యార్థం లైబ్రరి ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఓసి-3 కాంట్రాక్టు కింద ఉపాధి కల్పించి ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు, ఎస్సీ సెల్ మం డల నాయకులు రత్నం రవి, మండల ప్రదాన కార్యదర్శి చెరుకు కుమార స్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు గట్టు మహిందర్, గ్రామ నాయకులు కత్తి, తిరుపతి, జనగాం పోషయ్య తదితరులు ఉన్నారు.

మత్స్య సొసైటీలకు చేప పిల్లలు పంపిణీ



నవతెలంగాణ-గణపురం

మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను శుక్రవారం మండలంలోని మత్స్యశాఖ సహకార సొసైటీ లకు అందజేశారు. మండల కేంద్రంతో పాటు, ధర్మా రావుపేట బస్వరాజపల్లి, చెల్పూర్, కొండాపూర్,కర్కపల్లి ఆరు సొసైటీ లకు చెందిన సొసైటీ సభ్యులు రవ్వు, బొచ్చే,బంగారుతీగ లకు చెందిన రూ 8 లక్షల విలువ గల చేప పిల్లలను జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ ఆధ్వ ర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఆకుల సుభాష్, ముదిరాజ్ జిల్లా డైరెక్టర్ చాడ కష్ణస్వామి, ముదిరాజ్ మహా సభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, మత్స్యశాఖ చైర్మన్‌లు మల్లవేణి రాజు,నీరటి రాయమల్లు, ఆకుల రాజయ్య, ఎదబోయిన వెంకన్న, కట్ల మల్ల య్య, ప్రధాన కార్యదర్శి కొంతం గణపతి, డైరెక్టర్‌లు మునిగాల రమేష్, పల్లె బోయిన కృష్ణంరాజు, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

మిత్ర పౌండేషన్ మండల అధ్యక్షుడిగా సురేందర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

శ్రీమిత్ర పౌండేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 320) మండల అధ్యక్షుడుగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన కేశారపు సురేందర్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లుగా శ్రీమిత్ర పౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికైన సురేందర్ మాట్లాడారు. ఆపదలో ఉన్నవారికి,విద్యవైద్యం, సంక్షేమ అభివృద్ధికి, సాంస్కృతిక పురోగతికి చైర్మన్ ఆదేశాల మేరకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

యాదవుల అతి పెద్ద పండుగను రాష్ట్ర అధికార పండుగగా సదర్ పం డుగగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం కాటారం డివిజన్ యాదవులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు. ఎస్ మహేంద్ర యాదవ్ మాట్లాడుతూ.. సదర్ వారోత్సవాలను అధికారికంగా తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాజ్య సభ సభ్యుడు మాదండి అనిల్ కుమార్ యాదవ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. రాబోయే సంవత్సరంలో సదర్ పండుగను హైద రాబాద్ లోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం కాటారం అధ్యక్షులు గడ్డం చంద్రయ్య యాదవ్, మహదేవపూర్ మండల గౌరవ అధ్యకులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, కాటారం డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, పెరవేనా లింగన్న యాదవ్, కోడారి చిన్న మల్లు యాదవ్, మొగిలి రాజకుమార్ యాదవ్, అబ్బినవేనా ఐలయ్య యాదవ్, మహాదేవపూర్ మండలం యూత్ నాయకులు కాట్రేవుల నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





నవతెలంగాణ-చిట్యాల

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇ బ్బందులు తలెత్తకుండా పంట కొనుగోలు చేసేలా చూడాలని జిన్నింగ్ యజమానులను సీసీఐ అధికా రులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శు క్రవారం మండలంలోని కైలాపూర్ శివారులో ఉన్న ఆంజనేయ, బాలమురుగన్ కాటన్ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్లులను సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల నిర్వహణ పట్ల రైతులను అడిగి తెలుసుకున్నారు. పత్తిని విక్రయించిన కొనుగోలు పట్టిని పరిశీలించా రు. ఈ సందర్భంగా రైతులు తమకు ఇబ్బందులు లేవని కొనుగోలు కేంద్రాలు ఉపయోగకరంగా ఉ న్నాయని వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ పంట అమ్మిన వారం రోజుల్లో రైతుల ఖాతా లో డబ్బులు పడేలా చూడాలని ఆదేశించారు. పట్టా బుక్కులేని కౌలు రైతుల పత్తిని సైతం కొనుగోలు చేయాలని, దీనికి సంబంధిత వ్యవసాయ అధికారి ఆర్ఐ ద్వారా దరఖాస్తు తీసుకొని కౌలు రైతుల పత్తి సైతం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతుల కు అధిక ధరలు అందించేలా మిల్లర్లు రైతులకు సహకరించాలని సూచించారు. జిన్నింగ్ మిల్ కేంద్రాల వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించాలని మిల్ల ర్లను సూచించారు. అనంతరం కలెక్టర్‌ను జిన్నింగ్ మిల్ యజమానులు మార్కెట్ కమిటీ చైర్మన్ సత్క రించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిన్నింగ్ మిల్ యజమానులు ఆకుల బాలచందర్ బచ్చు భాస్కర్, తాసిల్దార్ హేమ సీసీఐ అధికారి అశోక్, మార్కెట్ సెక్రటరీ కనక శేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి : డీఎంహెచ్ఓ గోపాల్‌రావు





నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లని ములుగు డీఎంహెచ్ఓ గోపాల్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరో గ్య కేంద్రంలో రెండు సాధారణ ప్రసూతి జరిగిన తల్లి పిల్లలను పరీక్షించి, వారి ఆరోగ్యాన్ని అడిగి తె లుసుకున్నారు. నార్మల్ డెలివరీ చేసిన వైద్యులను సిబ్బందిని వైద్యాధికారి అభినందించారు. బైక్ పై యాక్సిడెంట్‌తో గాయపడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి వచ్చిన పేషెంట్‌ను వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వార్డులు, లేబర్ రూమ్, హాజరు రిజిస్టర్లు, మెడిసిన్ రూమ్ లు పరిశీ లించారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా, వైద్యులు సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : సామాజిక ఆస్ప త్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అం దించాలని డీఎంహెచ్ఓ గోపాల్‌రావు అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిని జిల్లా మాతా శిశు సంరక్షణ, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రసాద్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సామాజిక వైద్యశాల లోని ఐసీటీసీ, హెచ్ఐవీ కౌన్సిలింగ్ సెంటర్, న్యూ ట్రిషన్ సెంటర్‌ను పరిశీలించారు. రిహాబిలిటేషన్ సెంటర్, నవజాతి శిశువు కేర్ యూనిట్‌ను తనిఖీ చేసి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. రక్త నిధి సెంటర్ రికార్డులను పరిశీలించారు. రోగులకు వై ద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వి ధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.

విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మంగపేట : ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ గోపాలరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలోని లోని డెలివరీ రూమ్, డ్రగ్ స్టోర్ రూమ్ రోగుల వా ర్డును పరిశీలించారు. అనంతరం వైద్యులు ఆసు పత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగపేట ఆరోగ్య కేంద్రంలో సంఖ్యలో ప్రసూతీల సంఖ్యను పెంచాలని సూచించారు. గర్భిణులను 12 వారాలలోపే నమోదు చేసుకోవాలని, వారికి నాలుగు రకాల పరీక్షలు తప్పని సరిగా చేయిం చాలని తెలిపారు. రక్తహీనత ఉన్న గర్భిణులను గుర్తించి ప్రత్యేక సేవలు అందించాలని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో 30 సంవ త్సరాల పైబడిన వారందరికీ వచ్చే ఫిబ్రవరి లోపు స్క్రీనింగ్ పూర్తి చేయాలని తెలిపారు. ప్రతీ ఆశా కార్యకర్త నెలకు 10 శాంపిల్స్ తేమడ పరీక్షలు చేయా లని తద్వారా టీబీ నోటిఫికేషన్ పెరుగు తుందని అన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గౌ తం ఆధ్వర్యంలో సిబ్బంది జిల్లా వైద్యశాఖ అధికా రిగా విధులు చేపట్టిన తర్వాత మొట్టమొద టిసారి వచ్చిన గోపాలరావును సన్మానించారు.

ఆయా కార్యక్రమాల్లో డీఎంహెచ్ఓ వెంట జిల్లా మాతాశిశు సంరక్షణ, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్యాధికారి ప్రమోద్, తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారులు చిరంజీవి, మౌనిక, డీపీఎంఓ సంజీవరావు, ఫార్మ సిస్ట్ వట్టం కిరణ్, మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికా రి గౌతమ్, వైద్యులు అనిల్, డెమో సంపత్, రాయిని గూడెం వైద్యాధికారి ప్రసాద్, డాక్టర్ తరుణ్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ పద్మ, సిహెచ్ఓ శారద, ఎంపీహెచ్ఈఓ అబ్బాస్, ఎంఎల్‌హెచ్ పి మౌనిక, హెల్త్ సూపర్వైజర్స్ ఇంద్రావతి ప్రసన్న, డీఈవో ప్రవీణ్, పబ్లిక్ హెల్త్ నర్స్‌లు, హెల్త్ సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్‌నర్స్ పాల్గొన్నారు.

ఆర్డీఓను కలిసిన జీఎం రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఆర్డీవో బానోత్ మంగీలాల్ ను భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం ఆర్డీవోకు పుష్పగుచ్ఛమందించారు. సింగరేణి విస్తరణకు భూసేకరణకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ విస్తరణకు సంబంధించిన భూములు త్వరగా వచ్చేలా చొరవ తీసు కోవాలని కోరారు. అనంతరం జీఎం రాజేశ్వర్ రెడ్డి భూపాలపల్లి కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బొగ్గు నిల్వలు, రవాణా తదితర అంశాలపై చర్చించారు. ఆయన వెంట ఎస్‌ఓటు జీఎం కవీంద్ర, ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్ తదితరులు ఉన్నారు.

సింగరేణి పాఠశాలను సొసైటీ సెక్రటరీ సందర్శన



నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలను సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ సందర్శించారు. ఈ సం దర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. శ్రద్ధగా చదువుకోవాలని, ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని, క్రమశిక్షణతో చదువు కొని 10/10 మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థులకు పాఠశాలలో ఉన్న వసతులను, సౌకర్యాలను , పాఠశాల స్థితిగతులను పరిశీలించారు. విద్యా ర్థులకు ఉన్న అసౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపా ధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యార్థుల గైర్హాజరు శాతంపై ద ష్టి సారించి హాజరు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల అభివ ద్ధికి, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి తన వంతు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

గెజిటెడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జేపీసీ కన్వీనర్ శ్రీనివాసరావు

తెలంగాణ గెజిటెడ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

టీజీవో జిల్లా అధ్యక్షురాలుగా శైలజ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉద్యోగుల హక్కులు, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర గెజిటెడ్ సంఘం అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి టీజీవో కార్యాలయంలో నిర్వహించిన గెజిటెడ్ అధి కారుల సంఘం ఎన్నికల ప్రక్రియకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా పెద్ది ఆంజనేయులు వ్యవహరించారు. టీజీవో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా శైలజ, కార్యదర్శిగా అవి నాష్, అసోసియేట్ అధ్యక్షులుగా సంజీవ రావు ఉపాధ్యక్షులుగా నారాయణ రావు లతో కలిపి భూపాలపల్లి జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు మొత్తం ఏప్రిల్ నాటికి చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని తెలిపారు. 206 సంఘాలతో ఉద్యమాన్ని నడిపించుటలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఏప్రిల్ నుంచి పిఆర్సి, హెల్త్ కార్డ్స్ పెండింగ్ డీఏలు, సిపిఎస్ ఉద్యోగుల సమస్యలు ఇలా మొత్తం 317 డిమాం డ్లతో పాటు అన్ని సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చారన్నారు. తాము ప్రకటించిన కార్యాచరణ ప్రభుత్వ హామీలతో తాత్కాలికంగా వాయిదా వేసిన ట్లు తెలిపారు. ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు మంజూరుకు సొసైటీ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ, కోశాధికారి ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జగన్మోహన్, జాయింట్ సెక్రటరీ పరమేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, వరంగల్ టీజీఓస్ అధ్యక్షుడు శ్రీ మురళీధర్, టీఎన్జీవోస్ అధ్యక్షుడు బూర్గు రవి, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.





జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సుధాకర్

నవతెలంగాణ -తాడ్వాయి

పాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వ హించిన వాలీబాల్ పోటీల్లో కాటాపూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబ రిచి ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధాన ఉపాధ్యాయులు బాణాల సుధాకర్ శుక్రవారం తెలిపారు. అండర్-14 విభాగంలో 8వతరగతి విద్యార్థులు గొప్ప వినయ్, జస్వంత్ ఎంపికయ్యారని అన్నారు. త్వరలో నిర్వహించే రాష్ట్ర జట్టు నుంచి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. హెచ్ఎం బాణాల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించాలని పేర్కొ న్నారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకి సాగుతారని తెలిపారు. క్రీడల వల్ల జాతీయభావం పెంపొందుతుందని, క్రమశిక్షణ పెరుగు తుందని పేర్కొన్నారు. జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం సుధాకర్, పిడి విజయ, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ (పిడి) విజయ, ఉపాధ్యాయులు గోరంట్ల రాజేష్, సక్రు నాయక్, అక్బర్ పాషా, జీవన్ లాల్, వెంకటేష్, పాపారావు, శ్రీదేవి, జైపాల్, సామ్సన్, సమ్మయ్య, మోహన్ తదితర ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద శు క్రవారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ కమిటీ అధ్యక్షుడు రామచంద్రపురం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ హాజరై కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. గత ప్రభుత్వాలు చేయలేని రైతు పంట రుణమాఫీ చేసి రైతుల పాలిట దైవంలా రేవంత్‌రెడ్డి నిలిచాడని అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగులకు, డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు బాసటగా సీఎం నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గోవిందరావుపేట మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్

నవతెలంగాణ -తాడ్వాయి

పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో దగాపడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేపట్టి, పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు. సీఎంపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్, సీతక్క యువసేన అధ్యక్షులు చెర్ప రవీందర్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీలీల వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూష బోయిన రవి కుమార్, బీసీ సెల్ మండల కార్యదర్శి పులి రవి గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు సిద్ధి రెడ్డి, మల్లయ్య, శ్రీను, శివకుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

జనగామ

శనివారం | నవంబర్ 9, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా బోడ నరేందర్




నవతెలంగాణ-జనగామ

సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శిగా మరోసారి బోడనరేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. జనగామ మండలంలోని ఎరగొల్లపహాడ్ గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) జనగామ మండల 8వ మహాసభలో 13మంది సభ్యులతో సీపీఐ(ఎం) మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మంట్లాడుతూ మండలంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం కోసం పని చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.రాబోయే రోజుల్లో 6 గ్యారంటీల అమలుకోసం పోరాడుతానన్నారు. మండ లంలోని ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజాఉద్యమాలు చేపడతామన్నారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంతలు

- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి-స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై బొమ్మెర గ్రామ సమీపంలో రోడ్డుపై అనేకచోట్ల ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి చీకటి వేళలో, వర్షపు పడినప్పుడు ఈ గుంతల వల్ల అనేకమంది వాహనదారులు ప్ర మాదానికి గురవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. రోడ్డు వేసిన కాంట్రాక్టర్ రోడ్డు మెయింటెనెన్స్ ఐదేళ్లఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీనరసింహస్వామి క్రషర్ మూలమడత, మెయిన్ రోడ్డుపై క్రషర్ వాళ్ళు పట్టించుకోవడం లేదు. మూలమలుపు క్రషర్ రోడ్డు వద్ద రోడ్డు చెడిపోయి స్పీడ్ బ్రేకర్‌లాగా ఉండడంతో గతంలో గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. వాహనదారులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు గుంతలు మరమ్మతు చేపట్టాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు. ఆర్అండ్‌బి డీఈ అశోక్‌ను సంప్రదించగా ప్రభుత్వానికి రోడ్డు మరమ్మతుకు ఎస్టిమేట్ వేసి పంపించినాము. నిధులు మంజూరు కాగానే రోడ్డు మరమ్మతు పనులు చేపడతామన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గత వారం రోజుల నుండి జిల్లా లోని వివిధ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను క్షేత్ర స్థాయిలో జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం శుక్రవారం ముగిసిన సందర్భంగా కలెక్టరెట్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌లను జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం కలవడం జరిగింది. ఈ సందర్భంగా బృందసభ్యులు మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి నాలుగు మండలాల్లో 10 గ్రామాలను సందర్శించి అన్ని పథకాల అమలు వివరాలు తెలుసుకోవడం జరిగిందని, ఆయా పథకాలు పక్కాగా అమలవుతున్నాయని కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పీడీ వసంత తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-జనగామ

మహిళలు ఆర్థికంగా ఎదగాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ పట్టణం స్థానిక ధర్మకంచ 13, 16, 30వ వార్డులకు సంబంధించిన మహిళలకు గీతాచార్య ఫౌండేషన్ ద్వారా ఎస్సీ కార్పొరేషన్ వారి సహకారంతో 60 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులకు పోటీగా ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో అంటరానితనం అసమానతలు ఆర్థిక వ్యత్యాసాలు ఉంటే దేశ సమగ్రవృద్ధి సాధ్యం కాదన్నారు. అన్నిరంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించాలన్నారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, టిఆర్ఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయానికి సమగ్ర సర్వే స్టిక్కర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి సర్వే అధికారులు స్టిక్కర్ ను అతికించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పాలనను కొనసాగిస్తున్నాడని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సీఎం ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రయోజనాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పాలనను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని ఆరోపించారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించారని తెలిపారు.11నెలల పాలననుచూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తుచున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతారావు, ధారావత్ రాజేష్ నాయక్, జలగం కుమార్, చిలువేరు కృష్ణమూర్తి, గడ్డం యాక సోమయ్య, మారం శ్రీనివాస్, లావుడియా మంజుల, గోనే మహేందర్ రెడ్డి, లావుడియా భాస్కర్‌నాయక్, బైకానీ ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, బండిపెళ్లి మన అమ్మ జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, పెనుగొండ రమేష్‌లు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన లవకుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ఆర్య, వైశ్య కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం ఆర్య, వైశ్య మహాసభ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంతెన లవ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలుతప్పవు : సీఐ



నవతెలంగాణ-పాలకుర్తి

రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే చర్య లు తప్పవని పాలకుర్తి సీఐ గట్ల మ హేందర్ రెడ్డి హెచ్చరించారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయడంతో శుక్రవారం పాలకుర్తిలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ఎదురుగా కారు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. సంఘటనస్థలాన్ని పాలకుర్తి ఎస్సై దూలం పవన్‌కుమార్ సందర్శించి ప్రమాద స్థలాన్ని, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని, రాశులను పరిశీలించి రైతుల వివరాలను సేకరించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టరాదని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభ దశ నుండి రైతులకు ఎప్పటికప్పుడు అవగాహనకల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ రైతులు పట్టించుకోవడం లేదని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో పాటు రాళ్లు అడ్డంగా పెడుతున్నారని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

పొరపాట్లు లేకుండా సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంత కుటుంబ సమగ్ర సర్వేను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక/నోడల్ అధికారి టీ. వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో, రఘునాథపల్లి మండలంలోని కోమల్లలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో ప్రత్యేక అధికారులు, క్లస్టర్ అధికారులు, సూపర్వైజర్ల విధులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరు సమన్వయంతో పని చేస్తూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే సమగ్రంగా జరిగేలా చూడాలన్నారు. సర్వేలో ఎలాంటి సమస్యలు వచ్చినా తమ పై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారమందించి పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా సర్వేను సమగ్రంగా నిర్వహించాలన్నారు ఈ పరిశీలనలో ప్రత్యేక అధికారి వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యానికి మద్దతుధర

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-జనగామ

రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక/నోడల్ అధికారి టీ.వినయ్‌కృష్ణారెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటసాగుచేసిన రైతులకు పూర్తిస్థాయిలో మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యం కొలుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలను, వాటికి సంబంధించిన చెల్లింపుల వివరాలను కేంద్ర నిర్వాహకులను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వ పెట్టుకోవద్దని ఆదేశించారు. టోకెన్ల పద్ధతిని పాటించాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులురోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉత్పన్నం కాకుండా, ధాన్యం తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యానికి సంబంధించి ఈసారి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందించనున్న దృష్ట్యా దొడ్డు, సన్నరకం ధాన్యం కలిసిపోకుండా చూడాలని, కొనుగోళ్ల వివరాలను కూడా వేర్వేరుగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాల నమోదును పూర్తిచేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. సంబంధిత అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.

కాటన్ మిల్లు యాజమాన్యంతో సీసీఐ అధికారుల కుమ్మక్కు

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్



నవతెలంగాణ-జనగామ

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అధికారులు ప్రైవేటు కాటన్ మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కై, పత్తి రైతులను దోచుకుంటున్నారని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో రాపర్తి సోమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతుసంఘం సమావేశంలో చందు నాయక్ పాల్గొని మాట్లాడారు. జనగామ జిల్లాలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నేటికీ సుమారు నెలరోజులు గడుస్తున్నప్పటికీ తూతూ మంత్రంగా కేవలం 11వేల కింటాన్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయడం సిగ్గుచేటన్నారు. సీసీఐ అధికారులు పరోక్షంగా జిల్లాలోని 15పత్తికాటన్ మిల్లుల యాజమాన్యాలతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేసిన నాటి నుండి జిల్లాలో సుమారు 85 వేల క్వింటాళ్ల పత్తిని ప్రైవేటు కొనుగోలుదారులు, పత్తి మిల్లు యజమానులు కొనుగోలు చేశారన్నారు. క్వింటాకు రూ. 5500 నుండి రూ. 6500 వరకు ధరకు కొనుగోలు చేయడం ద్వారా క్వింటాకు రైతులు రూ.1000 నుండి రూ.1500 లు రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణమే సిసిఐ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను వివిధ కారణాలతోని నలుపు, ఎరుపు కలరు వచ్చిందని, పొడుగు గింజ, పింజ రకం తేడాలు ఉన్నాయని రైతులకు కొర్రీలు పెడుతూ చిన్నచిన్న టెక్నికల్ కారణాలను చూపుతూ సీసీఐ అధికారులు రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయడం లేదన్నారు. సీసీఐ కేంద్రాలకు తీసుకొచ్చిన రైతుల రిజెక్ట్ చేయడం ద్వారా దిక్కుతోచని పరిస్థితిలో రైతులు తక్కువ ధరకు పత్తికి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారన్నారు. దీని ద్వారా రైతుల పూర్తిగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి కోరీలు లేకుండా రైతుల వద్ద సీసీ అధికారులు పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో రైతుసంఘం నాయకులు సారయ్య, మీట్యానాయక్, రామచొక్కం, భవాని, అంజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలపడమే సీఎం లక్ష్యం

- ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోని అగ్ర రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టాలని లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి అలుపెరుగని పోరాటపటిమతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తున్నదన్నారు. ఇప్పుడైతేప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంను నేరుగా కలిసే అవకాశం వచ్చిందన్నారు. వరంగల్ నగర సమగ్రాభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో త్వరలోనే రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దశాబ్దాల కలగా మిగిలిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు విమానాశ్రయం జిల్లా ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతిపక్షాలు కొందరు పనిగట్టుకుని పసలేని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే తరహాలో కాంగ్రెస్ శ్రేణులు ధీటుగా సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వే దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ఈ సర్వే అణగారినవర్గాల అభ్యున్నతికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.నరేందర్‌రెడ్డి, బెలిదే వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్ రావు, ఏఎంసి చైర్మన్ లావణ్యశిరీష్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గంలో అన్ని మండలాల అధ్యక్షులు, నాయ కు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎల్ఓసీ పంపిణీ

మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన కళ్లెం సారమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ ప్రత్యేక చొరవతో బాధితురాలి ఆరోగ్య చికిత్స నిమిత్తం రూ. 2.50 లక్షల విలువైన ఎల్ఓసిని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

పీపీసీకి వచ్చిన ధాన్యం, రైతుల వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తీసుక రాగానే వెంటనే రైతుల వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక/నోడల్ అధికారి టీ. వినయ్ కష్ణా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని అధికారులకు సూచించారు. రైతుల నుంచి ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని, ఆర్డీఓలు, తహసిల్దార్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజూ సందర్శించి, పర్యవేక్షించాలన్నారు.అలాగే కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండాచూడాలన్నారు. ప్రతి మిల్లుకి ఒక పర్యవేక్షణ అధికారిని నియమించాలన్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఏరోజుకారోజు కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులకు ధాన్యం కొనుగోళ్ల డబ్బులు సకాలంలో అందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలను, ఎంత కొనుగోలు చేశారు, ఓపీఎంఎస్ లో నమోదైన వివరాలను డీఎం సివిల్ సప్లైస్ అధికారి హతీరాంను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మాట్లాడుతూ జిల్లాలో జనాభా ఎంతుందో అందుకు తగ్గట్టుగా కుటుంబాల సమగ్ర వివరాలను సరిగా సేకరించాలన్నారు. ఏ ఒక్క కుటుంబ వివరాలను వదలకూడదని, ప్రతి ఇంటి సభ్యుల వివరాలను బ్లాకుల వారీగా నమోదు చేయాలని, సేకరించిన కుటుంబాల వివరాల పత్రాలను ఎంతో జాగ్రత్తగా ఉంచాలన్నారు. మండలాలు, గ్రామాలు, బ్లాకుల వారీగా కు టుంబ సమగ్ర వివరాలను సరిచూసుకోవాలని, అలాగే ఆన్లైన్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా, కచ్చితత్వంతో, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ విధానాన్ని సూపర్‌వైజర్లు పరిశీలించాలన్నారు. ప్రతిరోజూ ధాన్యం కొనుగోళ్లు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నివేదికలను సమర్పించాలని ఆయా శాఖల అధికారులను ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈఓ మాధురీ షా, జనగామ ఆర్డీఓ గోపీరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, డీఆర్డీఏ వసంత, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టీపీవీసీ చైర్మన్‌ను కలిసిన ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు



నవతెలంగాణ-లింగాలఘణపురం

తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ఎన్నికైన కాల్వ సుజాత ను మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. లింగాల గణపురం మండల ఆర్యవైశ్య సంఘం తరపున సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మం డల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారం అశోక్ , ప్రధాన కార్యదర్శి గోడిశాల శివరామకష్ణ పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ

- నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి రోహిత్ సింగ్



నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 9, 10 తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ బి.రోహిత్‌సింగ్ తెలిపారు. శుక్రవారం రోహిత్‌సింగ్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025 క్యాంపియన్‌ను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటర్ జాబితా సవరణలు నూతన ఓటర్లుగా నమోదు, జాబితాలో అభ్యంతరాలు, ఓటరు జాబితాలో సవరణలు తదితర అంశాలపట్ల ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో బిఎల్ఓల దగ్గర ఫారాలు అందుబాటులో ఉంటాయని సూచించారు. ఓటర్ సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నెల్లుట్లలో సీఎం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని గ్రామంలో నెల్లుట్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు కేక్‌కటింగ్‌ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యడరామలింగం,దామెర నా గరాజు, మారబోయిన ఉప్పలయ్య, కడకంచి గట్టయ్యనర్సింగ రమేష్, గడిపేలి శ్రీను, కొయ్యడ రామచంద్రం, కొత్తకొండ గోవర్ధన్, తుపాకుల వెంకటేశు, జగ్గం ఆనంద్, బొజ్జంలక్ష్మణ్, కొమ్మరాజుల నరసింహులు, గొరిగే రాజు, ఆకిటి అనిల్, దామెర ప్రభాకర్, గొరిగి సందీప్, ఇటుకల జాస్లీన్, కొండ్ర ప్రవీణ్, బూడిది వెంకటేష్, ఓరుగంటి రాజు, పేరబోయిన మహేందర్, ఎడ్ల జానీ,ఎడ్ల ఉమేష్,కుడికాల సాయికష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు

నవతెలంగాణ-పాలకుర్తి

పశువులకు గాలికుంటు వ్యాధులతో పాటు ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు ఉచితంగా పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని మండల పశువైద్యాధికారి దేవిరెడ్డి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దర్దేపల్లి గ్రామ శివారు గూడల గూడెం లో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి అశోక్‌రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించి పశుసంపదను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేవివో శివప్రసాద్, గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రులు చిక్కుడు సమ్మయ్య,రాగిరి సమ్మయ్య, మధుమోహన్, పశుమిత్ర రజిత,ఆ ంజనేయులు, పాషా, రైతులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి దాతల ఆర్థిక చేయూత



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని విశ్వనాథపురంకు చెందిన మాచర్ల ఎల్లయ్య కుమార్తె మాచర్ల క్రిష్ణవేణి ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో డిసెంబర్ 2 నుంచి 5 వరకు కాంబోడియా దేశంలో జరగనున్న అంతర్జాతీయ సిట్టింగ్ పారాత్రోబాల్ పోటీలకు వెళ్లనుండగా, తన కుటుంబ ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడంతో, ఇటీవల జరిగిన ఓ సమావేశంలో నేరుగా ఎమ్మెల్యేను కలిసింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రూ.35 వేలు ప్రకటించగా, ఆయనతో పాటుగా తన అనుచరులు కలిపి మొత్తం రూ.1.05 లక్షలు ప్రకటించారు. ఈమేరకు శుక్రవారం కడియం అందించిన రూ. 35వేలు, కడియం ముఖ్యఅనుచరులు, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న జన్మదిన సందర్భంగా రూ. 20వేలు, మొత్తం రూ.55 వేలను క్రీడాకారిణి క్రిష్ణవేణికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఏఎంసి, పీఏసీఎస్ డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి, చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, కుమారస్వామి, సుధాకర్, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హరికష్ణ మాట్లాడుతూ విద్యార్థినిలకు జలుబు దగ్గు జ్వరం సంభవిస్తే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సంప్రదించి మందులు వాడాలని సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరుచేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వేరువేరుగా పోయించేందుకు నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గూడూరు, ఈరవెన్ను, శాతపురం గ్రామాల్లో పాలకుర్తి, తొర్రూరు సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా పోయించేందుకు నిర్వాహకులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సన్న రకం ధాన్యానికి ప్రత్యేకంగా బ్యానర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దష్టి పెట్టడంతో పాటు సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 బోనస్ ఇస్తుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ఒకే చోట పోయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు హమాలీలకు కాంటాలు వేయడంలో ఇబ్బందులు తప్పవని సూచించారు. తేమశాతం 17 మంచరాదని, తాలు లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు మధ్య దళారీలను ఆశ్రయించరాదని, కొనుగోలు కేంద్రాల్లోనే రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఉంటుందని తెలిపారు. ధాన్యము కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. తేమశాతం 17 వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటాలు వేసి తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి శ్రీనివాస్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ గుగులోతు దేవా నాయక్, తొర్రూరు సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్, శాతాపురం, గూడూరు ఏ ఈ ఓ లు దీపక్, కీర్తి స్నేహ తో పాటు రైతులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని వెల్లికట్టే గ్రామంలో గణపతి, సుబ్రహ్మణ్య నవగ్రహ, నాగరాజ మహాశివ సహిత శివాంజనేయ స్వామి నూతన దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పాల్గొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘనంగా నిర్వహించిన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంలో వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి సాంస్కృతిక కోలాటం నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్వినీరెడ్డి మాట్లాడుతూ ఆలయనిర్మాణం సంతోషదాయక విషయమని, ఆలయ అభివద్ధికి ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్‌రాజు, యూత్ అధ్యక్షులు వీరమనేని రమేష్, మహిళా అధ్యక్షురాలు ధీకొండ రాధిక, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 11 నెలలోనే అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతంగా నడిపిస్తున్నారని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నాడని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, ఎంపీసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, సంధ్యారాణి, సామ రామ్మూర్తి, విశ్వప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశంగౌడ్, నరేందర్‌రెడ్డి, రవీంద్రచారి, సురేందర్‌రాజు, దొంగరి శంకర్, వెన్నం సోమిరెడ్డి, జలీల్, సురేష్, కపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పోరాటలకు సిద్ధంకావాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ మండల 8వ మహాసభ ఇస్లావత్ జోగ్య, చేపూరి గణేష్‌ల అధ్యక్షవర్గంగా పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో జరిగింది. ఈమహాసభ ప్రారంభ సూచికంగా ఎర్ర జెండాను ఇస్లావత్ జోగ్య ఆవిష్కరించారు. ఈమహాసభ లో ముఖ్యఅతిథిగా గునిగంటి రాజన్న పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ధరలను నియంత్రించే చర్యలు ప్రభుత్వాలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలలో మత విద్వేషాలుపెంచి పోషిస్తుందన్నారు. సంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, విద్య వైద్య సదుపాయాలు ప్రజలకు అందడం లేదన్నారు. గ్రామీణ పేదలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి నాగేల్లి సురేష్, ధరవాత్ బాలు శేషం ప్రశాంత్, సుధాకర్, పులి వెంకటేశ్వరు, గోల్కొండ మల్లయ్య, శారదా మంగిత్తి కుమారస్వామి, బ్రహ్మం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మరిపెడ

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) మరిపెడ మండల నూతన కమిటీ 7 సభ్యులతో ఎన్నుకున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య వెల్లడించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ మండలంలో సీపీఐ(ఎం)ను అన్ని గ్రామాలకు విస్తరించే విధంగా కృషి చేయాలని వీరయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మండల 9వ మహాసభ నూతన కమిటీ యువకులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మండల కార్యదర్శిగా గుండెపుడి గ్రామానికి చెందిన గుండగాని మధుసూదన్ మొదటిసారిగా ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా బాణాల రాజయ్య జిన్నా లచ్చయ్య, కందాల రమేష్, కొండా ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమతలు ఉన్నారని తెలిపారు. ఈమహాసభలో తీసుకున్న ఉద్యమ కర్తవ్యాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ప్రజా ఉద్యమాల నిర్వహణకు అవసరమైన నాయకత్వం సిద్ధం చేయాలన్నారు. అట్లాగే ఈనెల 16, 17 తేదీలలో డోర్నకల్ మండల కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు దుండి వీరన్న, ఖమ్మం అర్జున్ మండలం కార్యదర్శి బత్తిని ఉపేందర్, నాయకులు మౌలానా, అల్లి శ్రీనివాస్ రెడ్డి, బయ్య సురేష్, వెంకటేష్, గణేష్, తదితరులు ఉన్నారు.


వరి రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం రైతు యాస వెంకటరెడ్డి క్షేత్రంలో క్యాస్పియన్ సీడ్స్ ఆధ్వర్యంలో అభినవ్ రీసెర్చ్ వరి రైతులకు అవగాహన సదస్సును నిర్వహి ంచారు. ఈసదస్సులో అభినవ్ రీసెర్చ్ వరి ఎకరాకు 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. సన్నరకం అభినవ్ రీసెర్చ్ వరి వేసి అధిక దిగుబడులు సాధించాలని వారు కోరారు. రైతులకు వరిసాగులో యాజమాన్య పద్ధతులు, సలహాలు, సూచనలు వివరించారు. ఈసదస్సులో కేసముద్రం వెంకటేశ్వర ఫర్టిలైజర్ యజమాని మాదురి దినేష్, క్యాస్పియన్ సెల్స్ ఆఫీసర్స్ రాజేశ్వర్, నీలం ఎలేందర్, లక్ష్మణ్, ఉప్పరపెల్లి, అర్పనపెల్లి గ్రామాలకు చెందిన 160 మంది రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.25 వేల మ్యాట్ బహుకరణ

నవతెలంగాణ -ఇనుగుర్తి



తామంతా చిన్ననాటి నుండి స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ గుర్తుగా పాఠశాలలోని కళా వేదికకు రూ.25 వేలు వెచ్చించి మ్యాట్‌ను తమ గుర్తుగా బహూ కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులకు భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామమన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాలను జిల్లా స్థాయిలో పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి సదానందం, మట్టపల్లి అశోక్, సుంకరి శివ, గాడుదుల లింగయ్య, సుంకనపల్లి సంతోష్, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ కొమ్ము రాజేందర్, అన్నం యాకయ్య, పీటీ ప్రణయ్, యాకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ప్రభుత్వ విప్ రామచంద్రానాయక్

నవతెలంగాణ- దంతాలపల్లి

రైతులకు మేలు చేసేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. మండల వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఐకేపీ కేంద్రాలను మండల అధ్యక్షులు సంపేట రాము ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కోసం మండలంలోని రామంజపురం, పెద్ద ముప్పారం, దంతాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటకు గిట్టుబాటు ధర అందించడంలో ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. ధాన్యం కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు గన్ని సంచులు లారీల కొరత లేకుండా చూస్తామని, నాణ్యత కలిగిన ఏ-గ్రేడ్ రకానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర, బోనస్ రూ.500 అందేలా చూస్తామన్నారు.

మధ్య దళారులను ఆశ్రయించొద్దు..

రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు.

ఆదిలోనే మౌళిక వసతులు కరువు..!

దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళిక సదుపాయాలు, ఎండ తీవ్రతకు టెంట్లు కుర్చీలు తాగునీరు, రికార్డుల పనితీరు, శానిటైజర్‌లు తదితర మౌళిక సదుపాయాలు ఆదిలోనే కనపడకపోవడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాముగౌడ్, తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ భట్టునాయక్, తహసిల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో వివేక్రం, ఏఈఓ లు దీక్షిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీను, రమేష్‌రెడ్డి, ఓలాద్రి రమేష్‌రెడ్డి, ఎపీఎం దివాకర్ రాయి, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు గుర్రాల రమణమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలనే సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు..

సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



:కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని రైతుల కోసం ఏర్పాటు చేశామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్‌లో రైతుల సౌకర్యార్థం కొరకు ప్రభుత్వ మద్దతు ధర పొందాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని త్వరితగతిన ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతును రాజును చేయడమే లక్ష్యమని, డిసెంబర్ నెల ఆఖరి వరకు ప్రతి రైతుకు రుణమాఫీ అవుతుందని అంతేకాకుండా భారతదేశంలోనే ఒకేసారి రూ.18 వేల కోట్లు మాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు అంతే కాకుండా ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేశామని, రాబోయే కాలంలో ఆరవగ్యారంటీ ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు. మార్కెట్‌కు తీసుకువచ్చే రైతులు తేమ శాతం తక్కువగా ఉండి నాణ్యత గల పత్తికి తీసుకవచ్చి రూ.7530/- మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు. ఈకార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కోలా అమరలింగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, కె.చంద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, నాయకులు బండారు దయాకర్, కదిరే సురేందర్, బండారు వెంకన్న, చిదురాల వసంతరావు, ఓలం రమేష్, ముదిగిరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో నెహ్రూ సెంటర్ నుండి వయా పత్తిపాక మీదుగా రజాల్‌పేట వరకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) పట్టణ 2 ఏరియా కమిటీ మహాసభ యమగాని వెంకన్న హేమా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈమహా సభకు ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. భారత దేశంలో స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా ప్రజల మౌళిక సదుపాయాలు, పేదరికం నిర్మూలన విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో తీసుకు రావడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రతి ఎన్నికల్లో ప్రజలకు ఉచిత హామీలు అని చెప్పి పదే పదే మోసాగిస్తూనే ఉన్నారని, వాటిని అమలు చేయడంలో ఫెల్యూర్ అయ్యారన్నారు. ఈదేశంలో ఉన్న నిరుపేదలకు సాగు భూమి, ఇంటి స్థలాలు లక్షలాది ఎకరాలు భూ పోరాటం ద్వారా ఇచ్చిన చరిత్ర ఎర్ర జెండా దేనన్నారు. మహబూబాబాద్‌లో హెడ్ క్వార్టర్స్ లో ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టణంలోనే ఉన్న కోట్లాది రూపా యలతో చేపట్టిన పత్తిపాక నుండి రాజల్‌పేటకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులను పూర్తి చేయడం లో జాప్యం ఎందుకని విమర్శించారు. రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని లేకుంటే ప్రజాపోరాటాలు తప్పవని హెచ్చరించారు. నూతన పార్టీ-2 టౌన్ పట్టణ ఏరియా కమిటీని ఏర్పాటు చేశారు. 10 మందితో కమిటీని ప్రకటించి ఏరియా కమిటీ కార్యదర్శిగా అల్లి శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ



సభ్యులు సుర్ణపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, ఏరియా కమిటీ కార్యదర్శి రావుల రాజు, కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యకయ్య, హేమానాయక్, పట్టణ కమిటీ సభ్యులు యమగాని వెంకన్న, బానోతు వెంకన్న, ఎర్ర శ్రీను ఎస్‌కే.తజ్జు, ఎండీ.రజాక్, పులుగుజ్జు వెంకన్న, మందుల మహేందర్, లాలయ్య నక్క సైదులు వీరితో పాటు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చల్లంగా ఉండాలి..



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు...

నవతెలంగాణ -మరిపెడ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చల్లగా ఉండాలని ఆయన ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ఆక్షేపించారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తల నడుమ జరుపుకున్నారు. ఈవేడుకలకు రాంచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. రైతుల క్షేమం కూరే రైతుబిడ్డ రేవంత్‌రెడ్డి రైతులందరికీ రుణమాఫీని పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న కులగణ పూర్తి చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రీకారం చుడుతామన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా బీఆర్‌ఎస్ కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. త్వరలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఈవేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు వి.యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కే ఆఫ్జల్, జిల్లా ప్రధాన కార్యదర్శి అప్సర్, గూగులోతు రవినాయక్, మున్సిపాలిటీ నాయకులు వీసారపు శ్రీపాల్‌రెడ్డి, నల్ల బోలు శ్రీకాంత్‌రెడ్డి, తేజావత్ నెహ్రూ నాయక్, బోడ రవినాయక్, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

దోపిడి వ్యవస్థను రూపుమాపడమే సీపీఐ(ఎం) ఏకైక లక్ష్యం

సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు పిలుపు.

నవతెలంగాణ-మహబూబాబాద్



దేశంలో దోపిడి వ్యవస్థ రూపుమాపడమే సీపీఐ(ఎం) పార్టీ ఏకైక లక్ష్యమని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు అన్నారు. శనివారం సీపీఐ(ఎం) పార్టీ 29వ వార్డులోని గుమ్ముడూరు-2 శాఖ మహాసభ సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ సభ్యులు దైద సురేందర్, అధ్యక్షతన వహించగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు మాట్లాడుతూ దేశంలో పేదవాడి శ్రమ దోపిడీ జరుగుతుందని, శ్రమకు తగ్గ ఫలితం దక్కేవరకు సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. శ్రమకు తగ్గ వేతనం దక్కాలంటే అసంఘటిత కార్మికులంతా సంఘటితంగా ఐక్య ఉద్యమాలు చేయాలని కోరారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడుదాలకు ఊడిగం చేస్తు, ప్రజా సంక్షేమాన్ని ఎప్పుడో మరిచిందన్నారు. అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు, ఇందిరమ్మ ఇండ్లను వార్డు కమిటీలలో ఎంపిక చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ ఇన్‌ఛార్జ్ చీపిరి యాకయ్య, గుమ్ముడూరు-1శాఖ కార్యదర్శి బేతమల్ల విజయ, గుమ్ముడూరు 3-శాఖ కార్యదర్శి నూనె శ్రీనివాస్‌లు పాల్గొని ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు మట్టే శేఖర్, శేషం చిన్న, శేషం రమణ, శాగంటి జమున, ఏర్పుల కోటమ్మ శాగంటి ముత్తయ్య, డి.సురేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధి అవకాశాలకై పోరాడుదాం: ఎస్‌ఎఫ్‌ఐ

మహాసభలో అధ్యక్ష కార్యదర్శులుగా లోకేష్, రహీం ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం:



విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా, నూతన విద్య విధానం అమలుకు వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాలకై సమర శీల పోరాటాలు నిర్వహిం చాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో అభిమన్యు ప్రాంగణంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల 3వ మహాసభ పెద్దబోయిన వంశీ అధ్యక్షతన జరిగింది. ఈసభలో ముఖ్య అతిథిగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కో-కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుంటుపడిందని, విద్యా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాల కుట్రలును తిప్పి కొట్టాలన్నారు. నూతన విద్యా విధానం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, ఈ విధానమే గనుక అమలు అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు సింహాద్రి మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించక పోవడం దారుణమన్నారు.

నూతన మండల కమిటీ ఎన్నిక..

నూతన మండల కమిటీని 14 మందితో ఎన్నుకోవడం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కో కన్వీనర్ సూర్య ప్రకాష్ తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులుగా లోకేష్, రహీంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈసమావేశంలో నూతన మండల కమిటీ సభ్యులు ధ్రువ, ప్రకాష్, వినయ్, సోహెల్, నితిన్, గణేష్, మోహన్, అశోక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎస్పీ

పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-గూడూరు

ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలని ఉత్తమ సేవలందించి మంచి గుర్తింపు పొందాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ అన్నారు శుక్రవారం మండలంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఐ బాబురావు ఎస్పీకి స్వాగతం పలకగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు అనంతరం స్టేషన్ ప్రాంగణంలో మొక్కను నాటారు. తదుపరి వాహనాల, స్టేషన్ ఆయుధాలను పనితీరును పరిశీలించారు స్టేషన్ పలు రికార్డులను పరిశీలించి సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ పోలీసులు అంటే మంచి పేరు వచ్చేలా విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా చూడవలసిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఫిర్యాదుదార్ల సమస్యలను పరిష్కరించడంలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలన్నారు.

క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎస్పీ

పోలీస్‌స్టేషన్‌లో క్రీడల ప్రాంగణాన్ని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుందని, దీనికి గాను వారికి కాస్తంత మానసిక ఉల్లాసం కలిగించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్ట్, షటిల్ కోర్టు, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఎస్పీ క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవం సందర్భంగా మొదటగా వాలీబాల్ కోర్టు ప్రారంభించి, సర్వీస్ చేసి, యువతతో వాలీబాల్ మ్యాచ్ ఆడుతూ అద్భుతమైన షాట్లతో అద్భుతమైన ఆట కొనసాగించారు బాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించి, రాకెట్ పట్టి షార్ట్స్, క్రికెట్, నెట్ ప్రాక్టీస్ కోర్టులో కూడా అద్భుతమైన క్రీడా ప్రదర్శన చేపట్టారు. ఈకార్యక్రమంలో గూడూర్ ఎస్సై గిరిధర్‌రెడ్డి, కొత్తగూడ ఎస్సై కుశాల్, గంగారం ఎస్సై రవికుమార్, ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు ఆసరా పెన్షన్స్ ఇవ్వాలి

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ- మరిపెడ

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావస్తుందని అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు మంజూరి చేయకపోవడం శోచనీయమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ మరిపెడ మండల కౌన్సిల్ సమావేశం చలమల రవి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు సంవత్సరాల తరబడి ఇవ్వకుండా తాత్పర్యం చేస్తుందని విమర్శించారు. దీంతో అనేకమంది పేదలు ఇబ్బందులు పడ్డారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతుందే తప్పా ఆచరణలో తెల్ల రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. రైతాంగానికి రైతు భరోసా, రూ.రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ శత జయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాలను, సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేసుకొని, స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ రషీద్, బుర్ర సమ్మయ్య, సోమనబోయిన కృష్ణ, గంట వెంకన్న, రాసాల వీరేందర్, తొట్ల లింగయ్య, అక్కినపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

టీజీవో జాయింట్ సెక్రటరీ సదానందంకు సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలికల) ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనందున శుక్రవారం ఆయనను కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. బీఎస్‌యూ నాయకులు సదానందంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో బహుజన స్టూడెంట్స్ యూనియన్(బీఎస్‌యూ) రాష్ట్ర కన్వీనర్ మంద శశి కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పాళ్లి అనిల్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దక్షికకు సన్మానం..

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన వెన్నమాల నరేష్‌కుమార్-రజిత దంపతుల కుమార్తె వన్నమాల దష్మిక అనే విద్యార్థిని ఇటీవల జరిగిన చెస్ కాంపిటీషన్ పోటీలో జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవడంతో శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థిని దష్మికను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికై మహబూబాబాద్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఉమేష్, రాష్ట్ర ట్రెజరర్ నవీన్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా సభ్యులు రామారాజు, వీరస్వామి, మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం నవంబర్ 09, 2024

శాంతినగర్ గుట్టలను కాపాడాలి

ఎమ్మెల్యేకు స్థానికుల వినతి

నవతెలంగాణ-చిట్యాల

జిన్నింగ్ మిల్లు ముందున్న శాంతినగర్ గుట్టలు అక్రమ దారులు కబ్జా చేసి మోరాన్ని అమ్ముకుంటున్నారని దీంతో గుట్టలు మాయమైపోయి పకృతి సంపద కనుమరుగవుతుందని, కాపాడాలని జిన్నింగ్ మిల్లులను తనిఖీలో భాగంగా వచ్చిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు తెలిపారు. అక్రమ మొరం దందాపై అధికా రులకు తెలిపిన పట్టించుకోవడంలేదని రైతులు విన్నవించారు. చి ట్యాల మండల కేంద్ర శివారు శాంతినగర్ గుట్టలు మొరాన్ని దర్జాగా తోడేస్తూ అమ్మేస్తున్నారని తెలపడంతో స్పందించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్టలు పరిశీలిం చేందుకు అధికారులను పంపించనున్నట్లు తెలిపారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా మోరాన్ని తరలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ పై బీఆర్ఎస్ అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల శ్రీనివాస్ మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పైన అసత్య ఆరోపణలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లుగా 90 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరిగిందని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. గండ్ర సత్యనారాయణరావు చొరవతో భూపాలపల్లి పట్టణ అభివ ద్ధి కోసం అనేక ప్రాజెక్టులకు నిధులను తెచ్చారు. బి ఆర్ ఎస్ నాయకులు చెబుతున్నట్లు గతంలో పనులకు 60 కోట్లు ఖర్చు చేసినట్లుగా పేర్కొన్నప్పటికీ, వాటి పనితీరులో పారదర్శకత లేకుండా ప్రజా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాము పనులు పూర్తి చేయడంలో పారదర్శకత మరియు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా పని చేస్తామని, అలా కాకుండా పాత పనులకు మళ్లీ శిలాఫలకాలు వేస్తూ ప్రజలలో అపోహలు కల్పిస్తున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీలో కాంగ్రెస్ పార్టీ ప్రామాణికతను పాటించిందని, ఎవరికి అర్హత ఉందో వారికి మాత్రమే ఇండ్లు కేటాయించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి పొందేందుకు మాత్రమే ప్రయత్నిస్తుండడం సరికాదన్నారు. తప్పుడు ప్రచారాలను ఆపకపోతే, ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అభివృద్ధి పనులు సాగేలా చూసి ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కేతరాజు సాంబమూర్తి, కౌన్సిలర్లు శిరుప అనిల్, కురిమిళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే గండ వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఒక శుభకార్యానికి హాజరై మాట్లాడారు. కార్యకర్తలు అధైర్య పడద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏ పని ఉన్న నేరుగా తన వద్దకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. పొలుస్సాని లక్ష్మి నరసింహారావు. మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డీ పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గ్రామకమిటి అధ్యక్షులు ఎల్లవేణి భద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ పల్లె బోయిన సదయ్య, పిల్లి రాజయ్య ముక్కెర సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు జనగామ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్, పిడి సాంబరాజు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న సిహెచ్ రవళి, పి భాను శ్రీ 10కేఎం సైక్లింగ్‌లో, ఇదే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పవనసుత. రామ్ కుమార్ 40కేఎం సైక్లింగ్ పోటీలో ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, చెల్పూరు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు అభినందించారు.

కాళేశ్వరంలో ఘనంగా దీపోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశ దీపం వెలిగించే కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు శ్రీ త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు సామూహిక సహస్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవ స్థానం నుండి ఉచితంగా అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చక స్వాములు పాల్గొన్నారు.

దుబ్బగూడెంలో దొంగలత బీభత్సం..

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని దుబ్బగూడెం (మజీద్ పల్లి)లో దొంగలు బీభత్సం సృష్టించారు. దుబ్బగూడెం కు చెందిన బద్ది లక్ష్మి ఇంట్లో గత రెండు రోజుల క్రితం దొంగలు పడ్డారు. బద్ది లక్ష్మి నాలుగైదు రోజుల క్రితం మంచిర్యాల బంధువుల ఇంటికి వెళ్లి గురువారం సాయంత్రం ఇంటికి వచ్చింది. ఇంటి వెనుకలో ఉన్న డోర్ తీసి ఉండటంతో అనుమానం వచ్చి బీరువాను చూడగా బీరువా తాళం పగుల కొట్టి ఉంది. అందులో 80 తులాల వెండి, అరతులం బం గారం, 22 వేల నగదు చోరీకి గురైనట్టు గుర్తించింది. వెంటనే పోలీసులకు తెలపడంతో కాళేశ్వరం ఎస్ఐ చక్ర ఫణి సంఘటన స్థలంకు చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి భూ పాలపల్లి జిల్లా ఫ్రింగర్ ప్రింట్ బ్యూరో టీమ్ రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘటనాస్థలికి చేరుకుని ఫింగర్ ప్రింట్‌లు సేకరిం చారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ తెలిఆపరు.

సమగ్ర ఇంటింటా సర్వే పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సమగ్ర ఇంటింటా సర్వే పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించుటపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా నోడల్ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక, మండల ప్రత్యేక అధికారులు, డీఈఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ ఫారాలు మండలాలకు సరఫరా చేసినట్లు తెలిపారు. సర్వేలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన స్టేషనరీ పంపిణీ చేసినట్లు తెలిపారు. నవంబర్ 9వ తేదీ నుంచి జిల్లాలో సర్వే ప్రారంభం అవుతుందని, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర ఇంటింటి సమాచారం సేకరణ చేయాలని పేర్కొన్నారు. సరిగ్గా ఉదయం 8 గంటలకు సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వేలో ఉండాలని, సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని నూరు శాతం విధులకు హాజరు కావాలని, హాజరుపై నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. కాటారంనకు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లికి ఆర్డిఓ మంగిలాల్ నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియమించిన ఎన్యుమరేటర్లు వెంటనే రిపోర్టు చేసేలా చూడాలని ఆదేశించారు. సర్వే విధులు చాలా తప్పనిసరి అని, ఇది వాలంటరీ పని కాదని తప్పనిసరిగా చేయాల్సిన బాధ్యతని, దీనిపై నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఒక్క ఫారం బయటికి వెళ్ళడానికి అవకాశం లేకుండా భద్రపరచాలని తెలిపారు. ప్రతి రోజు 20 ఇండ్లు సర్వే చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ బ్లాకు 175 కంటే ఎక్కువ గ హకు ఉంటే బై నంబర్లు నమోదు చేయాలని సూచించారు. అనంతరం అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలతో సన్నద్ధతపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాటారం సబ్ కలెక్టర్ మయాం కొసింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబూరావు, డిపిఓ నారాయణ రావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, డిఈఓ రాజేందర్, మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసీ ల్దార్లు, ఎంపిడిఓలు, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఇంటింటి సర్వే : తాహసీల్దార్ సత్యనారాయణస్వామి

గణపురం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేయాలని తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇంటింటికి వెళ్లి డోర్ స్టిక్కర్ అంటించి సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయా లన్నారు. సర్వేలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు మొదటి దశలో ఇంటింటికి స్టిక్కర్లు అంటించిన అనంతరం సర్వే మొదలు పెట్టాలన్నారు. ఇంటింటి సర్వే స్టిక్కర్లు వేసినట్టు తెలిపారు. అలాగే గాంధీనగర్ గ్రామంలో జరుగుతున్న హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. ఇంటింటికి స్టిక్కర్లు అంటించిన అ నంతరం సర్వే మొదలు పెట్టాలన్నారు. ఎంఆర్ఐ దేవేందర్, పంచాయతీ కార్యద ర్శులు హరిచంద్రరెడ్డి, విజేందర్, రాకేష్, షఫీ, హేమంత్ పాల్గొన్నారు.





మహాదేవపూర్ : మండలంలోని బ్రాహ్మణపల్లిలో కుల గణన సర్వే శుక్రవారం చేపట్టారు. కాంగ్రెస్ గ్రామ నాయకులు దుర్గ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.. కులగణన సర్వే విజయవంతం కోసం అందరం కృషి చేయాలని కోరారు. అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు.

రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-రేగొండ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 55 జన్మదిన వేడుకలను రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని గుడ్ లైఫ్ స్కూల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, కాంగ్రెస్ యువజన నేతల సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తం ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. రేవంత్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకున్నారు. ప్రజా పాలనలో రైతుల సంక్షేమం కొరకు చేపడుతున్న అన్ని కార్యక్రమాలను అమలు పరుస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎస్ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, 100 పడకల ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నవీన్, డాక్టర్ హిమబిందు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు సూరం వీరేందర్ పున్నం రవి, తదితరులు పాల్గొన్నారు.









ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివ ద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే ప్రతి పక్షాలు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, నాయకులు తక్కళ్ళపల్లి రాజు,నడిగోటి రాము, రవీందర్, పున్నం చందర్ రావ్, శివారెడ్డి, గోపాలరావు, తిరుపతి పాల్గొన్నారు.

టేకుమట్ల : శుక్రవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా సంబరాలు జరుపుకున్నారు. సతీష్ గౌడ్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలకు కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త పథకాలకు శ్రీకారం చుట్టి ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తున్నారని అన్నారు. సకల రంగాల్లో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంవత్సర కాలంలోనే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని చెప్పారు. రాబోయే 4 ఏళ్లలో సంక్షేమ పథకాలను గడపగడపకు అందిస్తారని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు సదానందం, బండి రవీందర్, భూమిరెడ్డి, ఎడ్ల రమేష్, ఉపాధ్యక్షులు మాధం కొమురయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, జిల్లా నాయకులు ఒరగంటి శేకర్ గౌడ్,ఆ దేపు సంపత్.కత్తి సంపత్ గౌడ్ తోట గట్టయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుమరుగుల సంపత్, మండల నాయకులు.సట్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా వృద్ధాశ్రమంలో మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు టీవీ హిదాయతుల్లా ఆధ్వర్యంలో వృద్ధుల మధ్య రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను జరిపారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి పుట్టినరోజును జరుపుకున్నారు. కస్తూర్బా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కొమరగిరి సామ్రాజ్యం కేశవరావు, కాంగ్రెస్ నాయకులు సిద్ధంశెట్టి వైకుంఠం జాగర్లమూడి నాగేశ్వరరావు కొప్పాక హనుమంతరావు, తుడి భగవాన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులుగా దోర్నాల భరత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి పట్టణ అధ్యక్షులుగా దోర్నాల భరత్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ తెలిపారు. శుక్రవారం అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా దోర్నాల భారత్ మాదిగ ఎమ్మార్పీఎస్‌లో చురుకైన పాత్ర పోషించాడన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని ఎమ్మార్పీఎస్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు ఎన్ను కోవడం జరిగిందని తెలిపారు. అనంతరం దోర్నాల మాదిగ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి మాదిగల అభివృద్ధికి బాధ్యతలు అప్పగించిన ఎంఎస్‌పి జాతీయ నాయకులు మందకుమార్, ఎంఎస్పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, మున్నూరు కాపు ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి, మాజీ పొలిటి బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, ఎంఎస్పి జిల్లా నాయకులు బుల్లి బాబు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

'అంగన్‌వాడీ బదిలీల్లో స్థానికులకు అవకాశం కల్పించాలి'

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

స్త్రీ శిశు సంక్షేమ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ల బదిలీలు పారదర్శకంగా చేపట్టాలని, స్థానిక మహిళలకే అంగన్‌వాడీ టీచర్లుగా అవకాశం కల్పించాలని తెలంగాణ మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయకులు నెగరికంటి సురేష్, మాదరి మధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మానసపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1 సెంటర్‌లో పప్కాపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ ఇక్కడికి రావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల బూటారంలో జరిగిన పరిస్థితి ఇక్కడ ఎదురైంది. ఈసందరేంగా నాయకులు మాట్లాడుతూ మానసపల్లిలోని అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ పదవి విరమణ పొందడంతో అక్కడ ఖాళీ ఏర్పడిందన్నారు. దీంతో పప్కాపురంలోని టీచర్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. అంగన్‌వాడీ పోస్టులు ఎక్కడ ఖాళీగా ఉన్న కేవలం స్థానిక అర్హులైన ఆ గ్రామం కొడలను మాత్రమే ఉద్యోగం ఇవ్వాలని, సెంటర్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు, బాలింతలు, గర్భిణులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. నిబంధనలను ఉల్లంగించి బదిలీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, ఎలుగు శ్రీకాంత్, గంపల రవి, ఎల్లయ్య, గొట్టే రవి, లాలయ్య, ఎర్ర ముత్తయ్య, ప్రశాంత్, రాజు, కష?, సారయ్య, గద్దల రాము పాల్గొన్నారు.



రక్తదానం మరొకరికి ప్రాణదాయకం

కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కేతిరి సుభాష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రక్తదానం మరొకరికి ప్రాణదాయకమని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ హస్పటల్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కేతిరి సుభాష్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు రామ్ నరసింహ రెడ్డి, స్టేట్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పల రాజేందర్, కౌన్సిలర్‌లు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నియంత్రణ చేయాలి

గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం డివిజన్ లోని గ్రామాల్లో బెల్టు షాపులు నియంత్రణ చేయా లని, గ్రంథాలయాలను ఏర్పాటు చేసి యువత భవిష్యత్ ను కాపాడాలని డివైఏఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరుగుతున్నా యని, వీటివలన సామాన్య ప్రజలు యువత అలవాట్లను ఆసరా చేసుకొని గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా పెరుగుతుందన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తున్న బెల్టుషాపులతో యువత భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉంద న్నారు. యువకులు బెల్ట్ షాపులకు తద్వారా గంజాయికి బానిసలై దాన్ని వ్యసనంగా మార్చుకొని వారి భవిష్యత్తును కరిగించుకునే పరిస్థితి ప్రస్తుతం ఉందని అన్నారు. అధికారులు నియంత్రించకపోతే యువత ఉన్మాదులుగా మారే అవకాశం ఉందన్నారు. తక్షణమే దీని నియంత్రించి యువతలో విజ్ఞా నం సామాజిక స్పహను పెంచేందుకు గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను కల్పించి యువతను కాపాడాలని కోరారు.



స.హ చట్టం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -తాడ్వాయి

సమాచార హక్కు చట్టం-2005 నూతన జిల్లా, మండల కమిటీలను ఎన్నుకున్నారు. తాడ్వాయి మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సమాచార హక్కు చట్టం 2005 నూతన కమిటీలో ఎన్నికయ్యారు. సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులుగా కుక్కల మహేష్, ఉపాధ్యక్షులుగా బండారి అనిల్ కుమార్, తాడ్వాయి మండల అధ్యక్షునిగా గుళ్ళ తిరుపతి అను ముగ్గురు తాడువాయి మండలానికి చెందినవారు ఎన్నిక కావడం హర్షనీయం. ఈ ఎన్నికను తెలంగాణ స్టేట్ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు పటేల్ ప్రవీణ్ కుమార్ గారు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సమాచార హక్కు చట్టం నూతన కమిటీ లకు ఎన్నికైన మహేష్, అనిల్‌కుమార్, తిరుపతి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండలస్థాయి సమాచార హక్కు చట్టం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ ముగ్గురు తాడ్వాయి మండలానికి చెందిన వారు కావడం పట్ల ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, యువజన సంఘాల నేతలు సమాచార హక్కు చట్టం కార్యకర్తలు వారిని అభినందించారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట



ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండలంలోని బోరు నరసాపురం గ్రామానికి చెందిన మిత్రుడు గార మహేష్ కుటుంబానికి శుక్రవారం అతని మిత్రులు ఆర్థికసాయం చేశారు. తండ్రిని కోల్పోయిన కుటుంబానికి ఆసరాగా ఉం టున్న మహేష్ కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతూ ఇటీవలే మరణించాడు. కాగా భర్తను కొడుకును కోల్పోయి వృద్ధాప్యంలో ఇబ్బందులు ప డుతున్న మహేష్ తల్లి సమ్మక్కను శుక్రవారం అతనితో పాటు చదువుకున్న చిన్న నాటి మిత్రులు సుంకోజు గణేష్ సుంకోజు ప్రశాంత్ గంప రవితేజ లు పరా మర్శించారు. తమతో పాటు పదవ తరగతి చదివిన మిత్రుల ద్వారా సేకరించిన 7000 రూపాయల నగదును 50 కిలోల బియ్యాన్ని సమ్మక్కకు సాయంగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తోటి మిత్రుని కుటుంబం ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని తమ తమ పరిధిలో వీలైనంత సహాయం చేశామని తెలిపారు.

ములుగు జిల్లాలో మావోయిస్టు డంపు స్వాధీనం

నవతెలంగాణ-తాడ్వాయి



మావోయిస్టులు భద్రపరుచుకున్న డంప్ మందు గుండు సామాగ్రిని ములుగు జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీష్ వివరాలను వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం తాడ్వాయి మండలం బంధాల రిజర్వ్ అటవీ ప్రాంతంలోని బొడ్డుగూడెం సమీపంలోని వట్టివాగు వద్ద సీపీఐ మావోయిస్టు ఆయుధాలు డంపుఉన్నట్లు పోలీసులు సమాచారం వచ్చింది. దీంతో శుక్రవారం ఉదయం ములుగుజిల్లా పోలీసులతో పాటు బీడీటీం, బృందాలు అనుమానాస్పద ప్రాంతానికి చేరుకొని సోదాలను నిర్వహించాయి. సీపీఐ మావోయిస్టు అమర్చిన ఆయుధాలు డంపును గుర్తించారు. అందులో రెండు ఎస్ఎల్ఆర్ తుపాకులతో పాటు, 165 రౌండ్ల తూటాలు, ఒక స్ట్రింగ్ ఫీల్ లు, రెండు ఎస్ఎల్ఆర్ లు, రెండుమ్యాగ్జన్లు పౌచులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ శబరి మాట్లాడుతూ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం ద్వారా పునరావాసం కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. ఆయన వెంట ఏఎస్పి రవీందర్, సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
హనుమకొండ
శనివారం | నవంబర్ 9, 2024 | www.navatelangana.com

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణ చౌరస్తాలో శుక్రవారం పుట్టినరోజు వేడుకలు జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అందరినీ కలుపుకొని పోయి దొరల పాలన విముక్తి కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేసి, దొరల అహంకారాన్ని పేద ప్రజల అణిచివేతకు మధ్యలో జరిగిన పోరాటానికి నాయకత్వం వహించి ప్రజా తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తనకు తానే సాటి అని నిరూపించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పనులు చేస్తూ ప్రజల గుండెల్లో అభయ హస్తంగా నిలిచిపోతున్నారు. ఏ ముఖ్యమంత్రి అయిన పుట్టినరోజులు ఇళ్లల్లో జరుపుకుంటే ప్రజా బంధువైన రేవంత్ రెడ్డి ప్రజలతో జరుపుకోవాలని మూసి ప్రక్షాళన కోసం పాదయాత్ర చేస్తూ ప్రజలను కలవడానికి ప్రజల వద్దకు వచ్చారని, తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏ హామీలు అయితే ఇచ్చారో అవి తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండే ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర కృష్ణస్వామి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదపాక రామచంద్రం, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, పార్టీ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఎంపిటిసి మెరుగు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు కట్ల కృష్ణ, రంగురవి పాల్గొన్నారు.

లింగాలఘణపురం : సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నెల్లుట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ్ర ప్రవీణ్, కుడికాల సాయికృష్ణ, ఎర్ర శ్రీనివాస్, నల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లుట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి తహశీల్దార్ అండాలు చేత విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల గ్రామ మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి శ్రీనివాస్, రిటైర్డ్ అబ్కారి రామచంద్రం, సీనియర్ నాయకులు గోవర్ధన్, నల్ల అబ్బసాయిలు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారావ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచాలు కాల్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ పార్టీల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేకును కోసి సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాం నాయకులు భువనగిరి యాకన్న ,బుక్క సజ్జన్ ,పులిగిల్ల వెంకన్న, ఓడపల్లి రవీందర్ ,పుల్లయ్య,తోటకూరి పాండు కృష్ణ ,రెడ్డిరాజుల రమేష్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాలనుసారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ల రఘుపాల్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి వీరమల్ల రంజిత్, మారుపాటి వంశిరెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, సయ్యద్ విజయ రాజాలి, మానస రాంప్రసాద్ మాజీ కార్పొరేటర్లు బోడ డిన్న, రహిమున్నీసా బేగం, డివిజన్ అధ్యక్షులు స్రవంతి, తాళ్లపల్లి సుధాకర్, మనోహర్, కుమార్ యాదవ్, వల్లపు రమేష్ , నల్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు సైకిల్స్ పంపిణీ

సీఎం జన్మదిన సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినులకు ప్రోత్సాహం గా ఉండేలా సీఎం పుట్టినరోజున సైకిల్స్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

కాకతీయ యూనివర్సిటీ వద్ద ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి బండి ఈశ్వర్, యూత్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ తీగల ప్రేమ్ కుమార్ , మట్టెడ కుమారస్వామి, దామెర అఖిల్, పసునూరి అరుణ్ కుమార్, షేక్ యూనిస్, వంగల వర్షిత్, పెండ్యాల వరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేసి, టపాసులు పేల్చారు. వృద్ధులకు, ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : సీఎం జన్మదిన సందర్భంగా మండల వ్యాప్తంగా మాయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు, పండ్లను వృద్ధులు, పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నడికూడ : సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో కంటాత్మకూర్ లో మాజీ వైస్ ఎంపీపీ కోగంటి తిరుపతి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరంఆకుల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరపాక భద్రయ్య, రాజు, బొమ్మకంటి విజేందర్, సామాజి రాజమల్లు, కుమ్మరి నరేష్, కుమ్మరి అనేష్, బుస్స రమేష్, మంతపురి సదానందం, తీగల సమ్మయ్య, గుడికందుల మొగిలి, పల్లెబోయిన రవి, బైరపాక మొగిలి, మేకల పోశయ్య, మేకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో సీఎం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, జోరుక పూల బత్తుల స్వాతి, నాగారం అధ్యక్షులు కూకట్ల రమేష్, కళ్లెబోయిన కుమారస్వామి పాల్గొన్నారు.

మండలాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసుకుందాం



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కేజీబీవీ వేలేరులో జూనియర్ కళాశాల నిర్మాణ శంకుస్థాపన, రైతువేదికలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ రూ.3.25 కోట్ల వేలేరు కేజీబీవీ ఇంటర్మీడియట్ బ్లాక్ నిర్మించుకోబోతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. రూ.104 కోట్లతో మంజూరైన గండిరామారం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరలో పూర్తిచేసుకుని మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేయబోతుందని మన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 6 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుమంజూరు చేయించి జనాభా ప్రాతిపదికన ఇళ్లను నిర్మిస్తామన్నారు. గతంలో మాదిరిగా అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాలకు ఒక్కరూపాయి కూడా లంచం తీసుకోవద్దని అధికారులకు సూచిస్తూ తన దృష్టికివస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలను కూడా త్వరలో నిర్మించుకుందామని తెలిపారు. అనంతరం శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేసి సిఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హన్మకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్, డిఇఓ వాసంతి జిసిడిఓ సునీత, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఎంఈఓ ఎం చంద్రమౌళి, కేజీబీవీ ఎస్ఓ స్రవంతి, ఏవో కవిత, మాజీ ప్రజా ప్రతినిధులు కేసిరెడ్డి సమ్మిరెడ్డి, రవీందర్‌యాదవ్, విజయపురి మల్లికార్జున్, బిల్లా యాదగిరి, సద్దాం హుస్సేన్, రాజిరెడ్డి, బాల్నేవెంకటేశ్వర్లు, రాంచందర్, మాజీ ఎంపీసి వైస్ చైర్మన్ రామ్‌గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి సంపత్, కాంగ్రెస్ నాయకులుమలికిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, కారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు, అధికారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ భర్తీ చేయాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చెయ్యాలని ఎంఎస్పి జాతీయనేత మందకుమార్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మండల నిర్మాణ సదస్సు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయనేత మందకుమార్,మాజీ ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్,మున్నూరు కాపు ఎమ్మెస్పీ జాతి నాయకులు వెల్పుల సురన్న పాల్గొని మాట్లాడారు.సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఈనెల 16న మంద కృష్ణమాదిగ మాదిగల ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభమై డిసెంబర్ 21న లక్షలాది మాదిగల హైదరాబాద్‌లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జన్ను దినేష్, బండారి సురేందర్, గద్దల సుకుమార్,గంగారపు శ్రీనివాస్, పుట్ట ప్రశాంత్,ఎండి శంషుద్దీన్,కొట్టే అంటోని,కొలిపాక రమేష్, కొలిపాక కరుణాకర్, సోంపల్లి అనేష్,గంగారపు మధు , సింగారపు పవన్,మాచర్ల బాబు,చిలుక రాజు,గంగారపు అజిత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
8
మహబూబాబాద్
శనివారం నవంబర్ 09, 2024
www.navatelangana.com



రామన్నపేటలో.. ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి 29వ డివిజన్ లోని రామన్నపేట గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బడి పిల్లలకు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఆరు గ్యారంటీలు పూర్తిచేసుకుని కుల గణన సర్వే ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కులగణ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని సమాచారాన్ని పూర్తిగా అందించి ప్రభుత్వ పథకాలను అందుకోవాలనిన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పురాన్, వరంగల్ పార్ల మెంట్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌నేహాల్, సీనియర్ నాయకులు శ్రీరాముల సురేష్, అబ్దుల్ అలీమ్, మహేష్, సురేష్, రెహమాన్, డివిజన్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ బాలు, మహిళా నాయకురాలు పద్మ, నాగమణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం వరంగల్ నగరంలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. 37వ డివిజన్ తూర్పు కోట హనుమాన్ సెంటర్, పడమర కోట చమన్ వద్ద డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణసురేష్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బేడిద వీరన్న, చందర్, కేశవరాజు, శ్రీనివాస్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో..

వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పటల్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గడీల పాలన పారదోలి ప్రజాపాలన తెచ్చిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు జారతి రమేష్, బాషిపాక సదానందం, సందెల లాజర్, మంద శ్రీనివాస్, నాగరాజు, శరత్, నవీన్, అమర్, యాకుబ్, వేణు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎనుమాములలో..

14వ డివిజన్ ఏనుమాములలో శాఖ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలలో నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కో-ఆర్డినేటర్ సౌరం అభిలాష్ నాయకులు దామెర ఆనందం, అభిషేకం, ప్రభాకర్, సుభాష్, ప్రకాశం, జయకర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

మండల అధ్యక్షులు జాతోతు శ్రీనివాస్‌నాయక్



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రాభివృద్ధి ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యం నవనిర్మాణం దిశగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రాంచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, యాక్య నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్‌నాయక్, సీనియర్ నాయకులు సునీల్ రావు, సురేందర్‌రావు, పూర్ణచందర్, వంగాల రవీందర్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బీసీ నాయకులు, ఎస్సీ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చింతనెక్కొండలో.. సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని చింత నెక్కొండలో శుక్రవారం నెక్కొండ గ్రామీణ హిత కారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, చింత నెక్కొండ బ్రాంచ్ అధ్యక్షులు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ కోసం ప్రజా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు గుగులోతు కిషన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, గాడుదుల రవి, పాయిని రాములు, గటిక స్వామి, అరవింద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో.. సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి పోరాటాన్ని గుర్తు చేసి బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. నెక్కొండ తో పాటు రెడ్లవాడ, పత్తిపాక, నెక్కొండ తండా తదితరుల గ్రామాల్లో సీఎం రేవంత్‌రెడ్డి బర్త్ డే వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, ఆవుల శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, న్యాయవాది బండి శివకుమార్, నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, ప్రభాకర్ రావు, బొల్ల శివకుమార్, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు రంగు మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులుగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాంనాయక్, మార్కెట్ డైరెక్టర్ బానోత్ గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, దంతాలపల్లి ఉపేందర్, బండారి వెంకన్న, సలిదండి సుధాకర్, జాటోత్ వెంకన్న, తిరుమల్‌రెడ్డి, చిలుక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు..







ఎంపీ క్యాంపు కార్యాలయంలో

నవతెలంగాణ- మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను పీఏసీఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి కట్ చేసి అందరికి పంచారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గోగులోత్ వంశీ నాయక్, షేక్ రియాజ్ అన్సారీ, ఇస్లావత్ రమేష్ నాయక్, సురేష్, విక్రమ్,భరత్ నాయక్, ఫరూక్,హుస్సేన్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం కోమటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అధ్వర్యంలో శుక్ర వారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటానికి సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆశిస్సులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, బి.నాగేశ్వరరావు, ఎం.రాముగౌడ్, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎ.వెంకటేశ్వర్లు, జె.శ్రీనివాస్, బి.రాంసింగ్, సుందర్, వినోద, శారద, గంగా, యాకూబ్‌పాషా, కె.శ్రీనివాస్, బాబురావు, దుర్గాప్రసాద్, కార్యకర్తలు తదితరులు న్నారు.

కురవి:

మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబాటి వీరభద్రం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, కురవి ఆలయ కమిటీ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బండి వెంకటరెడ్డి, కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్, పీఏసీఎస్(గుండ్రాతిమడుగు) చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, కురవి మండల పార్టీ ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, మాలోతు లింగయ్యనాయక్, ప్రధాన కార్యదర్శి ఆవిరి మోహన్ రావు, ఆవుల కందయ్య గడీల భిక్షపతి, శ్యామల శ్రీను, లక్ష్మణ్ నాయక్, మిరియాల లక్ష్మయ్య, ముత్తిలింగం, భట్టు నరసయ్య, లింగన్న స్వామి, కిషన్‌నాయక్, గాండ్ల సతీష్, బండి మల్లయ్య కొత్త యాకన్న సైదులు, లాలా నాయక్, కోడి రాములు, తరాల వీరన్న, కామిండ్ల వీరన్న కామిండ్ల ఆనందం, తుకారం నాయక్, దైద భద్రయ్య, రవినాయక్, గడిల పుల్లయ్య, బండి ఉప్పలయ్య, ఆవుల రాంబాబు, బండి సుధాకర్, బత్తుల వీరన్న, బసవ విష్ణు, రామ్మూర్తినాయక్, యూత్ నాయకులు కొర్ని అనిల్, మోడం విక్రమ్, దడిగల శరత్, దయ్యాల శ్రీధర్, మంగీలాల్ నాయక్, ఊరు శ్రీను, డి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కురవి:

మహబూబాద్ జిల్లా సీరోల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల మహేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చాలా కింది స్థాయి నుంచి వచ్చిన వారని, ఒక్కొక్క మెట్టు పైకి లేస్తూ తను అనుకున్న స్థాయికి చేరుకున్నారని, అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న ముఖ్యమంత్రి ఇలాంటి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంపల్లి సొసైటీ నెంబర్ భూక్యాసైదులు, వేముల రామ కృష్ణ, రామాదాసు ఎస్‌కే.జానీమియా, కుర్ర యాకయ్య, సీహెచ్.అశోక్, వెంకటేష్, బానోతు సతీష్, భూక్యా రమేష్ (రాయడు) భూక్యా అమర్‌సింగ్, మూడ్ రవీందల్, చెవుల నరేష్, జి.యాకయ్య చెల్ల కుమార్, మోతే సీతారాం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-గూడూరు

మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ.యాకూబ్ పాషా, సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసర శివ, వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల విష్ణు, బోడ భాస్కర్, సొసైటీ డైరెక్టర్ కత్తి కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ గోపగాని యాదగిరి, మూడు మహేష్, బండారి యుగంధర్, దానబోయిన మధు, ధరావత్ రమేష్, మంజ సురేష్, బాలు, ఓర్సు ధర్మేందర్, నూకల శ్రీనివాస్, ఎండీ. రహీం, దొడ్డ వెంకటరెడ్డి, ఎండీ.ఖదీర్, బాలు, ఉపేందర్ వాంకుడోత్ చందు, దోమ శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ట వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, జిల్లా నాయకులు మడిపెద్ది మధు, ధరావత్ కిషన్, గట్టుమల్ల, యాకయ్య మండల నాయకత్వం పాల్గొన్నారు.

సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-గార్ల:

రెవెన్యూ, వ్యవసాయ, సహకార పరపతి సంఘం శాఖలు సమన్వయంతో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని డిప్యూటి తహశీల్దార్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి కె.రామారావులు అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు ముందస్తు ఏర్పాట్లపై శుక్రవారం రెవెన్యూ, వ్యవసాయ,సహకార పరపతి సంఘం శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు .రైతులు పండించిన వరి ధాన్యాన్ని వారి కల్లల వద్ద ఆరబోసుకోని, తూర్పార పట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా అయా శాఖలు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈసమావేశంలో అధికారులు బి.రామకృష్ణ, ఎస్.వెంకటేశ్వర్లు, నరేందర్, ఎఈవోలు,ెంవెన్యూ అధికారులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ఆర్డీవో గణేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదేరోజు కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం గ్రేడ్-ఏ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300, సన్న రకాలకు అదనంగా రూ.500 ధర చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు రైస్ మిల్లర్లతో సమన్వయంతో పనిచేస్తూ కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ధాన్యాన్ని రైస్ మిల్లులకు చేర్చేందుకు వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఆయన వెంట తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఆర్ఐ భూక్యా లష్కర్ ఉన్నారు.





వధువరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మిగౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రంస్టేషన్‌కి చెందిన రావుల జయశ్రీ-విజయ్‌పాల్‌రెడ్డి దంపతుల కుమారుడు విశాల్‌రెడ్డి వివాహం పెళ్లికూతురు రమ్యతో ప్రొద్దుటూరి జువెల్ గార్డెన్స్ 100 ఫీట్ల రోడ్డు వడ్డేపల్లి హనుమకొండలో వివాహం జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అదేవిధంగా అర్పణ పల్లి గ్రామానికి చెందిన అమరాజు లలిత-శ్రీనివాస్ దంపతుల కూతురు యమున వివాహం రంజిత్ కుమార్ తో వివాహం జరుగగా ఈవివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ అనసూర్య-వెంకన్న దంపతుల కుమారుడు ప్రభాకర్ వివాహం అనూషతో జరగగా వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, గాజుల రవి, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్‌గౌడ్, మోడెం రాజు, కొండపల్లి రాకేష్‌రెడ్డి, చీకటి ప్రశాంత్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ యాదమ్మ, బత్తుల నరేష్, జీజుల సందీప్, కొమ్మనబోయిన రంజిత్, గూడూరు శశి, గుండెబోయిన అశోక్, జెనిగల నవీన్, మెండె రాకేష్, ఎల బోయిన భరత్, కొమ్మనబోయిన యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర:

పశువుల గర్భకోశ వ్యాధుల పట్ల పశు పోషకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధులపై చికిత్స శిబిరం నిర్వహించారు. గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరీ చైర్మన్ రాసాల సమ్మయ్య హాజరై మాట్లాడారు. గేదెల ఆవుల్లో గర్భం దాల్చిన క్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో బానోతు చంద్రశేఖర్, తొర్రూరు ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ అనిల్, ఎల్ఎస్ఏ రాము, వీఎల్ఓ ప్రభాకర్, గోపాల మిత్రలు వెంకన్న, యాకూబ్ పాషా, మురళీకృష్ణ, ఓఎస్ హాసన్, ఉప్పలయ్య పాడి రైతులు పాల్గొన్నారు.

విమర్శలు కాదు అభివృద్ధిలో పోటీ పడండి

మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అభివద్ధిపై ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని మాజీ జడ్పీటీసీ బీఆర్ఎస్ జిల్లా నాయకులు మంగళపల్లి శ్రీనివాస్ సవాల్ విసిరారు. గడిచిన 15 సంవత్సరాలుగా పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత దయాకర్ రావుదని, వ్యవసాయం, సాగునీటి అభివృద్ధి, విద్య, వైద్యం మున్సిపాలిటీ అభివృద్ధి మౌళిక వసతుల కల్పనకు తదితర అంశాలపై నిజనిర్ధారణకు సిద్ధమా అనిఅన్నారు. గడిచిన 11 నెలల్లో పాలకుర్తి నియోజకవర్గంలో 1087 గ్రామాల్లో మీరు చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉండాలన్నారు.

మున్సిపాలిటీ ఎదుట కాంట్రాక్టర్ల ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిలో గత ఆరు నెలలుగా పేరుకుపోయిన కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ కాంట్రాక్టర్లు ధర్నా నిర్వహించారు మహబూబాబాద్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ వినతి పత్రం అందజేశారు ఈకార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు బోయినపల్లి లక్ష్మణరావు, కోశాధికారి మార్నేని కిరణ్‌కుమార్ మహబూబాద్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు రావుల సతీష్‌రెడ్డి, మారినేని రఘు, వి.రామకృష్ణారెడ్డి, ఉపేందల్, గోగుల రాజు, రాజేష్, సమద్‌లు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై న్యాయవాదుల ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్

లోక్ అదాలత్ ను ఉపయోగించుకోండి కేసులను రాజీ చేసుకోండి, రాజీమార్గమే రాజ మార్గమనే నినాదాలు గల ప్లకార్డులు చతేబూని మహబూబాబాద్ కోర్టుకు చెందిన జడ్జీలు, న్యాయవాదులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, న్యాయవాదులు కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది జిల్లా కోర్టు ప్రాంగణం నుండి కూరగాయల మార్కెట్, రైల్వే స్టేషన్, నెహ్రూ చౌరస్తా మీదుగా తహసీల్దార్ కార్యాలయం నుండి తిరిగి కోర్టు వరకు ప్రదర్శన నిర్వహించారు నవంబరు 9న జరుగు జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది వెంకటస్వామి, సీనియర్ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

